# తొలి అక్షరం

తెలుగు దిన పత్రిక

చైర్మన్ & చీఫ్ ఎడిటర్ పస్తం సైదులు

ఎడిటర్: పి.సైదులు, సంపుటి : 01 సంచిక - 242 పేజీలు - 6 బుధవారం 24 జూలై 2024

## విలేకరులు కావలెను

తొలి అక్షరం తెలుగు దిన పత్రిక

వినూత్నంగా వెలువడుతూ, విశేష ప్రజాధరణ పొందుతున్న తొలి అక్షరం తెలుగు దినపత్రికకు తెలంగాణ,ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాల వ్యాప్తంగా అన్ని అసెంబ్లీ నియోజకవర్గాలలో విలేకరులు కావలెను.ఆసక్తి గల అభ్యర్థులు తమ బయోడేటాను tholiaksharam@gmail.comకి మెయిల్ చేయగలరు. సీనియర్లకు పాధ్రాన్యం, కొత్తవారికి కూడా అవకాశం,నియామకాలు జరుగుతున్నాయి వెంటనే సంప్రదించండి.



## కేంద్ర బడ్జెట్ 2024-25 ప్రధానాంశాలు

**కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ మంగళవారం లోక్‌సభలో ప్రవేశపెట్టిన 2024-25 కేంద్ర బడ్జెట్ ప్రధానాంశాలు**

**తొలి అక్షరం/న్యూదిల్లీ,జులై 23 :** కొత్త పన్ను వ్యవస్థలో స్టాండర్డ్ డిడక్షన్ రూ. 50 వేల నుంచి రూ. 75 వేలకు హెచ్చింపు. పింఛన్‌దారులకు కుటుంబ పింఛన్ నుంచి డిడక్షన్ రూ. 15 వేల నుంచి రూ. 25 వేలకు పెంపు. కొత్త పన్ను వ్యవస్థలో పన్ను శ్లాబ్‌ల్లో మార్పు : రూ. 3, రూ.7 లక్షల మధ్య ఆదాయానికి 5 శాతం, రూ. 7, రూ. 10 లక్షల మధ్య ఆదాయానికి 10 శాతం, రూ. 10, రూ. 12 లక్షల ఆదాయానికి 15 శాతం.కొత్త పన్ను వ్యవస్థల వేతన ఉద్యోగి ఆదాయపు పన్నులో రూ. 17500 వరకు ఆదా చేసుకునే అవకాశం.మూడు క్యాన్సర్ ఔషధాలు , ట్రాస్టుమాబ్‌డెరుక్స్‌టెకాన్, ఒసిమెర్టినిబ్, దుర్వలుమాబ్ ,పూర్తిగా కస్టమ్ సుంకం నుంచి మినహాయింపు.మొబైల్ ఫోన్, మొబైల్ ప్రింటెడ్ సర్క్యూట్ బోర్డ్ అసెంబ్లీ (పిసిబిఎ), మొబైల్ చార్జర్‌పై కస్టమ్స్ సుంకం 15 శాతానికి తగ్గింపు.బంగారం, వెండిపై కస్టమ్స్ సుంకం 6 శాతానికి, ప్లాటినమ్‌పై సుంకం

వివరాలు 2లో



## కేంద్రంపై రేవంత్ ఆగ్రహం..!

**తొలి అక్షరం/హైదరాబాద్, జులై 23 :** బడ్జెట్ కేటాయింపుల్లో కేంద్ర ప్రభుత్వం తెలంగాణ అనే పదాన్ని నిషేధించిందని సీఎం రేవంత్ అన్నారు. నేను మూడు సార్లు ఢిల్లీకి వెళ్లి రాష్ట్ర అభివృద్ధికి సహకరించాలంటూ విజ్ఞప్తి చేసినా వివక్ష చూపిందన్నారు.తెలంగాణ అని పలకడానికి కూడా కేంద్ర ప్రభుత్వం ఇష్టపడటం లేదు. తెలంగాణ ఏర్పాటు ప్రక్రియనే మోడీ తప్పు బట్టారు. మూసీ రివర్ ప్రాజెక్ట్ కోసం నిధులు ఇవ్వమని కోరాం. కానీ ఒక్క రూపాయి ఇవ్వలేదు.ఈ బడ్జెట్ కుర్చీ కా బచావో బడ్జెట్ అని సీఎం రేవంత్ రెడ్డి పేర్కొన్నారు. మోడీని పెద్దన్నగా భావించాం. కేవలం కిడ్ ప్రో అన్నట్టుగా బడ్జెట్ ఉందని తెలిపారు. బడ్జెట్ పై అసెంబ్లీలో రేపు తీర్మాణం చేసి ప్రధానికి పంపుతామని తెలిపారు.ఆంధ్రప్రదేశ్ కి ఎందుకు ఇచ్చారని మేము అడగడం లేదు. తెలంగాణకు ఎందుకు ఇవ్వడం లేదని ప్రశ్నిస్తున్నానని తెలిపారు. కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ బానిసలుగా ఆలోచించకూడదు. తెలంగాణ పౌరులుగా ఆలోచించాలని సీఎం రేవంత్ రెడ్డి కోరారు.

## సొంత బిడ్డ జైల్లో ఉంటే కన్నతండ్రిగా నాకు బాధ ఉండదా?: కేసీఆర్



**తొలి అక్షరం/హైదరాబాద్, జులై 23 :** రాజకీయ కక్షతోనే ఎమ్మెల్సీ కవితను జైల్లో పెట్టారని, సొంత బిడ్డ జైల్లో ఉంటే కన్నతండ్రిగా బాధ ఉండదా? అని బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ అన్నారు.తెలంగాణ బడ్జెట్ సమావేశాల నేపథ్యంలో కేసీఆర్ అధ్యక్షతన బీఆర్ఎస్ శాసనసభాపక్ష సమావేశం జరిగింది. అసెంబ్లీలో అనుసరించాల్సిన వ్యూహాలపై పార్టీ ఎమ్మెల్యేలకు కేసీఆర్ దిశానిర్దేశం చేశారు. తెలంగాణ భవన్ వేదికగా జరిగిన సమావేశంలో ఉభయ సభల్లో ప్రస్తావించాల్సిన అంశాలపై మార్గనిర్దేశం చేశారు. అధికారం కోల్పోయిన తర్వాత కేసీఆర్ అధ్యక్షతన పార్టీ శాసనసభాపక్ష సమావేశం జరగడం ఇదే తొలిసారి.“నేను ఇప్పుడు అగ్నిపర్వతంలా ఉన్నా. పార్టీలో క్లిష్ట పరిస్థితులు ఏమీ లేవు. ఇంతకంటే ఇబ్బందికర పరిస్థితుల్లోనే తెలంగాణ సాధించా. నలుగురు ఎమ్మెల్యేలతో కాంగ్రెస్ అధికారంలోకి రాలేదా?ప్రతిపక్షంలో ఉన్నప్పుడే ఎమ్మెల్యేలు బాగా ఎదుగుతారు. కాంగ్రెస్ ప్రభుత్వం పాలనపై పట్టు సాధించలేకపోయింది. పాలనపై దృష్టి పెట్టకుండా బీఆర్ఎస్ ను అబాసుపాలు చేసే పనిలో ఉన్నారు. శాంతి భద్రతలు ఎందుకు అదుపుతప్పుతాయి?ఎక్కడో ఉన్న వారిని నేతలను చేస్తే.. పదవులు వచ్చాక పార్టీని వీడుతున్నారు. పార్టీ వదిలి వెళ్లే వారి గురించి ఆలోచించాల్సిన అవసరం లేదు”అని పార్టీ ఎమ్మెల్యేలతో కేసీఆర్ అన్నారు. శాసనమండలిలో బీఆర్ఎస్ పక్ష నేతగా మధుసూదనాచారిని ప్రకటించారు.



## త్వరలోనే సెమీ అండ్ రెసిడెన్షియల్ పాఠశాలలు : భట్టి విక్రమార్క

**తొలి అక్షరం/హైదరాబాద్,జులై 23 :** ఎడ్యుకేషన్ విషయంలో ప్రభుత్వం కీలక నిర్ణ యం తీసుకుందని తెలంగాణ ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తెలిపారు. డే స్కూల్ కాకుండా సెమీ అండ్ రెసిడెన్షియల్ పాఠశాలలు త్వరలోనే ప్రారంభం కాబోతున్నాయని ప్రకటించారు. ఈరోజు (మంగళవారం) తెలంగాణ సచివాల యంలో భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడు తూ ఇప్పుడున్న ప్రభుత్వ విద్యకంటే నాణ్యమైన విద్యను అందించాలని ప్రభుత్వం ఆలోచన చేస్తోందని. ఒక్కో పాఠశాల కోసం రూ.80 నుంచి రూ.100 కోట్లు ఖర్చు చేయబోతున్నామని అన్నారు. ఒక్రేజ్, బిర్లా ఓపెన్ స్కూల్స్ టైప్ ప్రభుత్వ పాఠశాలలు రాబోతున్నాయని చెప్పారు. ప్రతీ మండలానికి రెండు లేదా మూడు పాఠశాలలు తొలుత రాబోతున్నాయని అన్నారు.



## శ్రీరాంసాగర్‌కు జలకళ

### భారీగా వొచ్చి చేరుతున్న వరదనీరు

**తొలి అక్షరం/నిజాబాబాద్,జూలై23:** శ్రీరాంసాగర్ జలకళ సంతరించుకుంది. ఎగువ నుంచి వస్తున్న వరదతో ప్రాజెక్టు నిండుకుండలా మారింది.ఎగువ మహారాష్ట్ర, గోదావరి పరివాహక ప్రాంతాల్లో కురుస్తున్న వర్షాలకు నిజామాబాద్ జిల్లాలోని శ్రీరాంసాగర్ ప్రాజెక్టు భారీ వరద పోటెత్తింది. ఎగువ నుంచి 21,500 క్యూసెక్కుల నీరు వచ్చి చేరుతుండగా ఔట్ ఫ్లోలో 532 క్యూసెక్కులుగా ఉంది.ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటిమట్టం 1091 అడుగులు కాగా, ప్రస్తుత నీటిమట్టం 1069.50 అడుగులు. ప్రాజెక్టు పూర్తిస్థాయి నీటి సామర్థ్యం.90.31 టీఎంసీలు కాగా, ప్రస్తుతం 22.436 టీఎంసీలుగా ఉంది. అలాగే కామారెడ్డి జిల్లాలోని నిజాంసాగర్ ప్రాజెక్టుకు వరద స్వల్పంగా మొదలైందని అధికారులు తెలిపారు.ఇన్ ఫ్లోలో 715 క్యూసెక్కులు వచ్చి చేరుతున్నది. 17 టీఎంసీల నీటి సామర్థ్యానికి ప్రస్తుతం మూడు టీఎంసీలుగా ఉంది. ఇక శ్రీశైలం జలాశయానికి 1,73,504 క్యూసెక్కుల వరద వస్తున్నది. 1,21,171 క్యూసెక్కుల నీరు దిగువకు వదులుతున్నారు. ప్రాజెక్టులో ప్రస్తుతం 255 టర్ల వద్ద నీటిమట్టం ఉండగా, 58.59 టీఎంసీల నీరు నిల్వ ఉన్నది.

## స్మితా సభర్వాల్పై మంత్రి సీతక్క సీరియస్..

**తొలి అక్షరం/హైదరాబాద్, జులై 23 :** దివ్యాంగులపై ఐఏఎస్ అధికారిణి స్మితా సభర్వాల్ చేసిన వ్యాఖ్యలు తగవని మంత్రి సీతక్క అన్నారు. ఆ వ్యాఖ్యలు దివ్యాంగులను కించపరిచేలా ఉన్నాయని..దీని వెనుక వేరే ఆలోచన కనిపిస్తోందని ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎల్పీ కార్యాలయం వద్ద మీడియా ప్రతినిధులతో మంత్రి చిట్చాట్ నిర్వహించారు. “స్మితా సభర్వాల్లో ఫ్యూడల్ భావజాలం ఉంది. ఆమె తన ఆలోచనా విధానాన్ని మార్చుకోవాలి.ఫిజికల్ ఫిట్నెస్ దేవుడు ఇచ్చేది.. ఐఏఎస్, ఐపీఎస్ల పని వేరు. అనాధిగా ఒక మనస్తత్వం ఉన్న వారికి ఇలాంటి ఆలోచనలు వస్తాయి. ఇప్పటికైనా అలాంటివి మానుకోవాలి.ఇలాంటి వైకల్యం గురించి ఆలోచించే వారికే మానసిక వైకల్యం ఉంటుంది. దివ్యాంగులుగా ఉన్న ఎంతోమంది గొప్ప స్థానాలకు వెళ్లారు. ఇతరుల సమర్థతను గుర్తించాలి. ఈ విషయం సీఎం రేవంత్రెడ్డి దృష్టికి వెళ్లి ఉంటుంది. నేను కూడా తీసుకెళ్తాను” అని సీతక్క తెలిపారు.




## ఈసారి కూడా అదే గుండు సున్నా.. కేంద్ర వార్షిక బడ్జెట్‌పై కేటీఆర్ వ్యంగ్యం



**తొలి అక్షరం/హైదరాబాద్, జులై 23 :** ఎన్డీయే 3.0 ప్రభుత్వం నేడు ప్రవేశపెట్టిన కేంద్ర వార్షిక బడ్జెట్ పై బీఆర్ఎస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ వ్యంగ్యం ప్రదర్శించారు.కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణకు కేటాయింపుల పట్ల మీ అంచనాలు ఏమిటి? అని ఈ ఉదయం ఓ జర్నలిస్టు తనను అడిగాడని కేటీఆర్ వెల్లడించారు. అయితే ‘గత పదేళ్లుగా తెలంగాణకు ఏమిస్తున్నారో, ఈసారి కూడా అదే ఇస్తారు. పెద్ద గుండు సున్నా’ అని ఆ జర్నలిస్టుకు బదులిచ్చానని వివరించారు. ఈ మేరకు కేటీఆర్ ట్వీట్ చేశారు.



## ఇల్లు లేని వారికీ కేంద్రం భారీ గుడ్ న్యూస్...

- కొత్తగా 3 కోట్ల ఇల్లులు

**తొలి అక్షరం/న్యూదిల్లీ,జులై 23 :** ఇల్లు లేని వారికి కేంద్ర భారీ గుడ్ న్యూస్ చెప్పింది. ప్రధాన మంత్రి ఆవాస్ యోజన పథకం కింద మరో 3 కోట్ల ఇళ్లు నిర్మించనున్నట్లు ప్రకటించింది. పట్టణాల్లో కోటి ఇళ్ల నిర్మాణాలు చేపడతామని స్పష్టం చేసింది. ఇందుకు గాను బడ్జెట్‌లో అర్బన్ హౌసింగ్ కోసం రూ.2.2 లక్షల కోట్లను కేటాయించినట్లు తెలిపింది. 2024-25 వార్షిక బడ్జెట్‌ను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టిన అనంతరం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ ఈ మేరకు ప్రకటించారు.

# 25న తెలంగాణ బడ్జెట్ .. 31 వరకూ సమావేశాలు



**తొలి అక్షరం/హైదరాబాద్, జులై 23 :** తెలంగాణ రాష్ట్రంలో అసెంబ్లీ సమావేశాలకు షెడ్యూల్ ఖరారు అయ్యింది. సోమవారం అసెంబ్లీ బిజినెస్ అడ్వయిజరీ కమిటీ సమావేశం జరిగింది. మొత్తం ఎనిమిది రోజులు అసెంబ్లీ సమావేశాలు నిర్వహించనున్నట్లు ప్రభుత్వం ప్రకటించింది. జూలై 25న ఆర్థిక శాఖ మంత్రి భట్టి విక్రమార్క రాష్ట్ర బడ్జెట్ ను అసెంబ్లీలో ప్రవేశ పెట్టనున్నారు. జూలై 31 ద్రవ్య వినిమయ బిల్లుకు గవర్నర్ అమోదం తెలపనున్నారు. సభలో జాబ్ క్యాలెండర్ వంటి కీలక అంశాలు చర్చించే అవకాశం ఉంది.**సమావేశానికి హాజరైన నేతలు...** తెలంగాణ అసెంబ్లీ స్పీకర్ చాంబర్లో బిజినెస్ అడ్వైజరీ కమిటీ సమావేశానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి, మంత్రులు శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్, ప్రభుత్వ విప్‌లు, బీఆర్ఎస్ నుంచి హరీష్ రావు, ప్రశాంత్ రెడ్డి, బీజేపీ నుంచి మహేశ్వర్ రెడ్డి, సీపీఐ నుంచి కూనంనేని సాంబశివరావు, ఎంఐఎం నుంచి బలాల్ హాజరయ్యారు.

# కేంద్ర బడ్జెట్‌పై ఏపీ మస్త్ హ్యాపీ..

**- అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్లు - ఉత్తరాంధ్ర, రాయలసీమ జిల్లాల్లో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ - పారిశ్రామికాభివృద్ధికి తోడ్పాటు అందించే విద్యుత్, రైల్వే నీటి ప్రాజెక్టులకు నిధులు - పోలవరం ప్రాజెక్టు నిర్మాణానికి సహకారం - విశాఖ చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి ప్రాధాన్యం - ఏపీకి గణనీయంగా కేటాయింపులు - కేంద్ర బడ్జెట్‌లో ప్రకటించిన ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ - ఇది ప్రగతి శీల బడ్జెట్ : చంద్రబాబు**



**తొలి అక్షరం/అమరావతి,జులై 23 :** ఏపీపై కేంద్ర బడ్జెట్‌లో ప్రభుత్వం కరుణ చూపింది. రాజధాని అమరావతి నిర్మాణానికి నిధులు కేటాయించింది. అమరావతితో పాటు వెనుకబడిన ఉత్తరాంధ్ర, రాయలసీమ, ప్రకాశం జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ ప్రకటించింది. ఆయా ప్రాంతాలపై ప్రత్యేక శ్రద్ధ చూపించడంతో పాటు ఏపీ అర్బన్ డెవలప్‌మెంట్ కోసం 1500 కోట్లు ప్రకటించారు. ఏపీలో పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహకాలను ప్రకటించారు. జాతీయ ప్రాజెక్టు అయిన పోలవరం పూర్తికి కట్టుబడి ఉన్నామంటూ నిధులు విడుదల చేయనున్నట్లు స్పష్టం చేశారు.అలాగే విశాఖ, చెన్నై కారిడార్, ఓర్వకల్లు నుంచి బెంగుళూరు కారిడార్ అభివృద్ధికి కట్టుబడి ఉన్నామని, అందుకు తగ్గట్లు నిధులు విడుదల చేస్తామని లోక్‌సభలో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్ ప్రసంగంలో వెల్లడించారు. బడ్జెట్‌లో ఏపీకి ప్రత్యేక సదుపాయాలు కల్పించినట్లు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ చెప్పారు. రాష్ట్ర విభజన తర్వాత గత ఐదేళ్ల వైసీపీ పాలనలో ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయిన ఆంధ్రప్రదేశ్‌ను గట్టెక్కించేలా బడ్జెట్‌లో ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ శుభవార్త చెప్పారు. కేంద్ర బడ్జెట్ లో ఏపీకి ప్రత్యేక ఆర్థిక సాయం ప్రకటించారు. రాజధాని అమరావతి అభివృద్ధికి రూ.15 వేల కోట్ల ఆర్థిక సాయం ఇవ్వనున్నట్లు వెల్లడించారు. అవసరాన్ని బట్టి భవిష్యత్తులో మరిన్ని అదనపు నిధులు కేటాయిస్తామని చెప్పారు.**ఆ జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ:** ఈ సందర్భంగా విభజన చట్టానికి అనుగుణంగా పోలవరం సత్వర నిర్మాణానికి సంపూర్ణ సాయం అందిస్తామని కేంద్రమంత్రి తెలిపారు. ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం, రైతులకు జీవనాడి పోలవరం. భారత ఆహార భద్రతకు ఆ ప్రాజెక్టు ఎంతో కీలకమైనది. పోలవరం నిర్మాణం సత్వరం జరిగేలా చూస్తామని నిర్మలమ్మ భరోసానిచ్చారు. ఏపీలో వెనుకబడిన ప్రాంతాలకు ప్రత్యేక ప్యాకేజీ ఇవ్వనున్నట్లు నిర్మలమ్మ ప్రకటించారు.రాయలసీమ, ప్రకాశం, ఉత్తరాంధ్ర జిల్లాలకు ప్రత్యేక ప్యాకేజీ కింద నిధులు మంజూరు చేస్తామన్నారు. విభజన చట్టం ప్రకారం పారిశ్రామికాభివృద్ధికి ప్రత్యేక సహకారం అందిస్తామని కేంద్రమంత్రి వెల్లడించారు. హైదరాబాద్–బెంగళూరు పారిశ్రామిక కారిడార్ అభివృద్ధికి ప్రత్యేక నిధులు అందిస్తామన్నారు. విశాఖ–చెన్నై పారిశ్రామిక కారిడార్‌లోని నోడ్‌లకు ప్రత్యేక సాయం చేస్తామన్నారు. కొప్పర్తి, ఓర్వకల్లు పారిశ్రామిక కేంద్రాలకు నీళ్లు, విద్యుత్, రోడ్లు, హైవేల అభివృద్ధికి నిధులు కేటాయిస్తామన్నారు. విశాఖ – చెన్నై కారిడార్‌లో కొప్పర్తికి, హైదరాబాద్–బెంగళూరు కారిడార్‌లో ఓర్వకల్లుకు నిధులు ఇస్తామని తెలిపారు.

# లాస్య నందిత మరణం కంటోన్మెంట్ ప్రజానీకానికి తీరని లోటు

**- యువ ఎమ్మెల్యే లాస్య నందిత మరణం కంటోన్మెంట్ ప్రజానీకానికి యువ నాయకత్వానికి తీరని లోటు: మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**తొలి అక్షరం/హైదరాబాద్, జులై 23 :** సాయన్న గారి ముగ్గురు కూతుర్లలో చిన్నవారైనా లాస్య గారు మొదటగా 2015లో టికెట్ నుంచి వార్డ్ నెంబర్ గా పోటీ చేయడం ,2016 లో కవాడీ గూడ కార్పొరేటర్ గా పోటీ చేసి వారి ప్రజాజీవనాన్ని మొదలుపెట్టడం తదనంతరం అనారోగ్యంతో బాధపడుతున్న సాయన్న గారికి వారి కుటుంబ సభ్యుల ద్వారా కంటోన్మెంట్ ప్రజలకు సేవలందించాలని భావించి చాలా చురుకుగా ఆ ప్రాంత ప్రజలకు సేవలందించిన వ్యక్తిగా పేరు గాంచారు. కంటోన్మెంట్ ప్రజలకు సేవలందించాలని ఆలోచనలో భాగంగా నందిత గారు సాయన్న వారసులుగా



ముందుకు సాగాలని ఆ పార్టీ ఆలోచన చేయడం.....సాయన్న అనారోగ్యంతో మరణించడం... రెండు సంవత్సరాల కంటే ముందే లాస్య గారి తండ్రి సాయన్న గారి కోరిక మేరకు ఇంకా ప్రజా జీవితంలో ఇంకా వేగంగా మెరుగైన రీతిలో పనిచేయడానికి సాయశక్తుల పని చేశారు,స్థానికంగా గొప్ప గుర్తింపు కూడా సాధించడం జరిగింది. అనారోగ్యంతో సాయన్న గారు మృతిచెందగా ఆయన వారసులుగా లాస్య గారు కుటుంబ పరంగా మరి వారందరూ ఆలోచన చేసి కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా పోటీ చేసి చిరుప్రాయంలోనే పెద్ద మెజారిటీతో గెలుపొందారు. దురదృష్టవశాత్తూ రోడ్డు ప్రమాదంలోనే వారు మనందరి దగ్గర నుంచి దూరం కావడం చాలా విషాదకరం .శ్రీ సాయన్న గారి వారసత్వాని కొనసాగిస్తూ కుమారి లాస్య నందిత గారు కంటోన్మెంట్ ప్రజలు మన్ననలు పొందుతున్న తరుణంలో ఆకస్మికంగా మరణించడం వారి కుటుంబానికి కాకుండా కంటోన్మెంట్ నియోజకవర్గ ప్రజలకు తీరని లోటు. ఈ సందర్భంగా వారి కుటుంబ సభ్యులకి వారి అభిమానులకు ,ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నాను

## కేంద్ర బడ్జెట్ 2024-25 ప్రధానాంశాలు

**(మొదటి పేజీ తరువాయి)**

6.4 శాతానికి తగ్గింపు.సెక్యూరిటీస్ ఫ్యూచర్స్, ఆప్షన్లపై సెక్యూరిటీ లావాదేవీల పన్ను వరుసగా 0.02 శాతానికి, 0.1 శాతానికి హెచ్చింపు.షేర్ల బై బ్యాక్‌పై వచ్చే ఆదాయంపై పన్ను గ్రహీత చేతుల్లోకి విధింపు.స్టార్టప్‌ల ప్రోత్సాహానికి అన్ని తరగతుల మదుపరులకు ఏంజెల్ పన్ను రద్దు.విదేశీ కంపెనీలపై కార్పొరేట్ పన్ను రేటు 40 శాతం నుంచి 35 శాతానికి తగ్గింపు.అప్పీల్‌లో పెండింగ్‌లో ఉన్న ఆదాయపు పన్ను వివాదాల పరిష్కారానికి వివాద్ సే విశ్వాస్ స్కీమ్ 2024.పన్ను ట్రైబ్యునళ్లు, హైకోర్టులు, సుప్రీం కోర్టులో ప్రత్యక్ష పన్నులు, ఎక్సైజ్, సర్వీస్ పన్ను సంబంధిత అప్పీళ్ల దాఖలకు ద్రవ్య పరిమితులు వరుసగా రూ. 60 లక్షలు, రూ. 2 కోట్లు, రూ. 5 కోట్లకు హెచ్చింపు.కొన్ని రకాల ఆర్థిక అసెట్లపై స్వల్ప కాలిక లాభాలపై 20 శాతం పన్ను.అన్ని ఆర్థిక, ఆర్థికేతర అసెట్లపై దీర్ఘ కాలిక లాభాలపై 12.5 శాతం పన్ను.లిస్ట్ అయిన ఈక్విటీల నుంచి రూ. 1.25 లక్షల వరకు దీర్ఘ కాలిక క్యాపిటల్ గెయిన్స్ మినహాయింపు.ఇ కామర్స్ ఆపరేటర్లపై టిడిఎస్ రేటు ఒకటి నుంచి 0.1 శాతానికి తగ్గింపు.స్టేట్‌మెంట్ దాఖలుకు గడువు తేదీ వరకు టిడిఎస్ చెల్లింపులో జాప్యం ఇక నేరస్థం కాదు.తప్పించుకున్న ఆదాయం రూ. 50 లక్షలు, అంతకు మించి ఉంటేనే ఐటి మదింపును 3 ఏళ్లు నుంచి 5 ఏళ్లు వరకు తిరిగి తెరవవచ్చు.సోదా కేసుల్లో కాల పరిమితి సోదా సంవత్సరం ముందు 10 ఏళ్ల నుంచి 6 ఏళ్లకు తగ్గింపు.తక్కిన రంగాలకు విస్తరణ నిమిత్తం జిఎస్‌టిని సరళీకరించి, హేతుబద్ధం చేస్తారు.ఆర్థిక సంవత్సరం 2025లో జిడిపి 4.9 శాతంగా నిర్ధారించిన ద్రవ్య లోటు తదుపరి సంవత్సరంలో 4.5 శాతంలోపునకు తగ్గింపు.వికసిత్ భారత్ లక్ష్యం సాధనలో తయారీ, సేవలతో సహా 9 ప్రాధాన్య రంగాలను, వచ్చే తరం సంస్కరణలను బడ్జెట్ సూచించింది.ఉపాధి కల్పన, నైపుణ్య శిక్షణ, ఎంఎస్ఎంఇ, మధ్య తరగతిపై బడ్జెట్ దృష్టి కేంద్రీకరించింది.వ్యవసాయ, అనుబంధ రంగాలకు రూ. 1.52 లక్షల కోట్లు కేటాయింపు.ఆర్థిక సంవత్సరం 2025లో క్యాపెక్స్ రూ. 11.11 లక్షల కోట్లుగా నిర్ధారణ.బీహార్‌లో కొన్ని నీటిపారుదల, వరద నివారణ ప్రాజెక్టులకు రూ. 11500 కోట్ల మేరకు ఆర్థిక సహాయం.బహుళపక్ష అభివృద్ధి సంస్థల ద్వారా ఆంధ్ర ప్రదేశ్‌కు రూ. 15 వేల కోట్ల మేరకు ప్రత్యేక ఆర్థిక సహాయం..

# కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం : మంత్రి ఉత్తమ్



**తొలి అక్షరం/హైదరాబాద్, జులై 23 :** కేంద్ర బడ్జెట్లో తెలంగాణకు తీవ్ర అన్యాయం జరిగిందని మంత్రి ఉత్తమ్ కుమార్రెడ్డి అన్నారు. బడ్జెట్లో రాష్ట్రాన్ని పూర్తిగా విస్మరించారని మండిపడ్డారు.విభజన చట్టం హామీలను తప్పనిసరిగా అమలు చేయాలని డిమాండ్ చేశారు. కేంద్ర బడ్జెట్ రాజకీయ ప్రేరేపితంగా ఉందని, ప్రజల కోసం పెట్టింది కాదని విమర్శించారు. కేంద్రం ప్రవేశపెట్టిన బడ్జెట్.. తెదేపా, జేడీయూని ప్రసన్నం చేసుకునేందుకు పెట్టిన బడ్జెట్లా ఉందన్నారు.బిహార్కు రూ.41వేల కోట్లు ఆర్థిక సాయం.. ఏపీకి రూ.15వేల కోట్లు, పోలవరం పూర్తికి నిధులు కేటాయించి.. కాంగ్రెస్ పాలిత రాష్ట్రాలను పూర్తిగా నిర్లక్ష్యం చేశారని ధ్వజమెత్తారు. "ఏపీకి కేంద్రం ప్రత్యేక నిధులు ఇవ్వడాన్ని వ్యతిరేకించట్లేదు.కానీ, తెలంగాణ పట్ల చూపుతున్న వివక్షను తీవ్రంగా ఖండిస్తున్నాం. సీఎం నేతృత్వంలో తెలంగాణ మంత్రుల బృందం గత ఏడు నెలలుగా అన్ని మంత్రిత్వశాఖలకు నిధులు కేటాయించాలని కోరుతూ పలుమార్లు విజ్ఞప్తి చేసినా ప్రయోజనం లేకుండాపోయింది. ఏపీలో పోలవరం నిర్మాణానికి హామీ ఇచ్చిన కేంద్రం.. తెలంగాణలో పాలమూరు రంగారెడ్డి లిఫ్ట్ ఇరిగేషన్ పథకానికి ఎలాంటి హామీ ఇవ్వలేదు. కాజీపేట రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ, గిరిజన యూనివర్సిటీ తదితర అర్హమైన వాటికి నిధులు ఇవ్వలేదు. ఏపీ పునర్వ్యవస్థీకరణ చట్టంలోని హామీలను నెరవేరుస్తామని ఆర్థిక మంత్రి చేసిన ప్రకటనను స్వాగతిస్తున్నాం"అని మంత్రి ఉత్తమ్ అన్నారు.

# సాయన్న వారసురాలు లాస్య నందిత మృతి బాధాకరం

**- సాయన్న సామాన్య కుటుంబంలో జన్మించి అంచలంచెలుగా ఎదిగారు - సాయన్న వారసురాలు లాస్య నందిత మృతి బాధాకరం - సాయన్న, లాస్య నందితలు మన మధ్య లేకపోయినా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారు - లాస్య నందిత మృతిపై సిఎం రేవంత్ రెడ్డి సంతాప తీర్మానం - నందిత రోడ్డు ప్రమాదంలో చనిపోవడం బాధాకరం: మాజీ మంత్రి, ఎమ్మెల్యే కెటిఆర్ - అతి పిన్న వయసులోనే లాస్య నందిత ఎమ్మెల్యే అయ్యారు: బిజెపి ఎమ్మెల్యే ఏలేటి మహేశ్వర్ రెడ్డి - సభ రేపటికి వాయిదా**





**తొలి అక్షరం/హైదరాబాద్, జులై 23 :** రాష్ట్ర శాసనసభ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కాగానే కంటోన్మెంట్ దివంగత ఎమ్మెల్యే లాస్య నందిత మృతి పట్ల ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. ఆమె మృతికి సంతాపంగా సభ్యులందరూ రెండు నిమిషాల పాటు మౌనం పాటించారు. సభ ఉదయం 11 గంటలకు ప్రారంభం కాగా, లాస్య నందిత మృతిపట్ల సిఎం రేవంత్ రెడ్డి సంతాప తీర్మానం ప్రవేశపెట్టారు. అనంతరం సిఎం సహా అధికార, విపక్ష పార్టీల నేతలు ఈ సంతాప తీర్మానంపై మాట్లాడారు. ఈ సందర్భంగా సిఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ సాయన్న అత్యంత సామాన్య కుటుంబంలో జన్మించి అంచెలంచెలుగా ఎదిగారని సిఎం రేవంత్ అన్నారు. ఎమ్మెల్యేగా ప్రజలకు ఎన్నో సేవలు చేసిన ఆయన ప్రజా జీవితంలోనే మరణించారని ఆయన గుర్తు చేశారు. సాయన్న వారసురాలిగా లాస్య నందితను ప్రజలు కంటోన్మెంట్ ఎమ్మెల్యేగా ఎన్నుకున్నారని, ప్రమాదవశాత్తు ఆమె మరణించడం బాధాకరమని సిఎం దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు.సాయన్న మృదుస్వభావి అని, రాజకీయాలకు అతీతంగా అందరితో కలిసి ఉండేవారన్నారు. కంటోన్మెంట్ ప్రాంతాన్ని జీహెచ్ఎంసీలో కలపాలని సాయన్న కోరిక అని ఆయన తెలిపారు. దురదృష్టవశాత్తు అది నెరవేరే సమయానికి ఆయన మన మధ్య లేరన్నారు. లాస్య బతికి ఉన్నా ఆయన సంతోషించి ఉండేవారని, కీలకమైన సమయంలో వారు మన మధ్య లేకపోవడం బాధాకరమని సిఎం రేవంత్ పేర్కొన్నారు. వారు మన మధ్య లేకపోయినా ప్రజల హృదయాల్లో చిరస్థాయిగా నిలిచిపోయారన్నారు. వారి ఆశయాలను, ఆయన చేయాలనుకున్న పనులను తమ ప్రభుత్వం ముందుకు తీసుకెళుతుందని, వారి కుటుంబానికి నా ప్రగాఢ సానుభూతి ప్రకటిస్తూ తీర్మానాన్ని ప్రవేశపెడుతున్నానని సిఎం– రేవంత్ రెడ్డి తెలిపారు.

### బిఆర్ఎస్ సంతాపం

శాసనసభలో కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతిపట్ల బిఆర్ఎస్ సంతాపం తెలిపింది. సాయన్న మరణం నుంచి అప్పుడప్పుడే కోలుకుంటున్న ఆ కుటుంబం మరోసారి విషాదకరమైన వార్త వినాల్సి వచ్చిందని ఎమ్మెల్యే, కెటిఆర్ పేర్కొన్నారు. సాయన్న కుమార్తె లాస్య నందిత కూడా రోడ్డు ప్రమాదంలో చనిపోవడం అత్యంత ఆవేదన కలిగించిందని, ఆయన కుటుంబానికి ఎల్లప్పుడూ అండగా ఉంటామని కెటిఆర్ హామీ ఇచ్చారు.

### లాస్య నందిత మృతికి బిజెపి సంతాపం

కంటోన్మెంట్ ఎమ్మెల్యే లాస్య నందిత మృతి పట్ల బిజెపి తరపున శాసనసభపక్ష నేత ఏలేటి మహేశ్వర్ రెడ్డి సంతాపం తెలిపారు. అంతకుముందు సిఎం రేవంత్ రెడ్డి ప్రవేశపెట్టిన సంతాప తీర్మానాన్ని ఆయన ఆమోదించారు. లాస్య నందిత మన మధ్య లేకపోవడం చాలా బాధాకరమని ఆయన అన్నారు. అతి పిన్న వయసులోనే ఎమ్మెల్యే అయ్యారని, లాస్య నందితకు ఎంతో భవిష్యత్ ఉంటుందని భావించామని, దురదృష్టవశాత్తు ఆ భగవంతుడు మన మధ్య నుంచి తీసుకెళ్లారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు.

### లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించడం బాధాకరం: సిపిఐ ఎమ్మెల్యే

లాస్య నందిత రోడ్డు ప్రమాదంలో మరణించడం చాలా బాధాకరమని సిపిఐ కొత్తగూడెం ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. లాస్య నందిత మృతికి సంతాపం తెలుపుతున్నామని ఆయన తెలిపారు. ఓఆర్ఆర్‌పై నిత్యం ప్రమాదాలు జరుగుతున్నాయని ఆయన పేర్కొన్నారు. మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి తనయుడు కూడా రోడ్డు ప్రమాదంలోనే చనిపోయారని ఆయన గుర్తు చేశారు. ఇలాంటి రోడ్డు ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవాలని ఆయన ప్రభుత్వానికి సూచించారు.

### సిఎం రేవంత్ తీర్మానాన్ని బలపరిచిన సభ్యులు

అనంతరం శాసనసభా వ్యవహారాల మంత్రి శ్రీధర్ బాబు, రవాణా శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, ఎమ్మెల్యేలు కెటిఆర్, తలసాని శ్రీనివాస యాదవ్, సునీతా లక్ష్మారెడ్డి, ముఠా గోపాల్, రాజశేఖర్ రెడ్డి, కెపి వివేకానంద్ గౌడ్, కూనంనేని సాంబశివరావు, ఏలేటి మహేశ్వర్ రెడ్డి, పాయల్ శంకర్, మక్కాన్ సింగ్ రాజ్ ఠాకూర్, శ్రీగణేశ్.. లాస్య నందిత మృతిపట్ల సంతాపం ప్రకటిస్తూ సిఎం రేవంత్ తీర్మానాన్ని బలపరిచారు. అనంతరం సభను రేపటికి వాయిదా వేస్తున్నట్టు స్పీకర్ ప్రకటించారు.

### ఏ పార్టీ కండువా కప్పుకోకుండా వచ్చిన ఆ నలుగురు

ఇక బిఆర్ఎస్ నుంచి కాంగ్రెస్‌లో చేరిన ఎమ్మెల్యేలలో నలుగురు ఎమ్మెల్యేలు మంగళవారం సభకు హాజరయ్యారు. వారంతా అసెంబ్లీలో వెనుక సీట్లలో కూర్చుండి పోయారు. ఆ ఎమ్మెల్యేల్లో పోచారం, కడియం శ్రీహరి, గూడెం మహిపాల్ రెడ్డి, కాలే యాదయ్యలు ఉన్నారు. ఏ పార్టీ కండువా కప్పుకోకుండా వచ్చి సదరు ఎమ్మెల్యేలు వెనుక వరుసలో కూర్చోవడం విశేషం.

## సంక్షేమ పథకాలను అమలు పరచడంలో ప్రభుత్వం విఫలం

**- సీపీఐ మండల కార్యదర్శి బైసస్వామి**



**తొలి అక్షరం/నెల్లికుదురు,జూలై23:** ప్రభుత్వం ప్రజలకు ఇచ్చిన హామీలు సంక్షేమ పథకాలను అమలు పరచడంలో ప్రభుత్వం విఫలమైందని భారత కమ్యునిస్టు పార్టీ (సిపిఐ)మండల కార్యదర్శి బైసస్వామి విమర్శించారు.మంగళవారం మండల కేంద్రంలో విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ..గ్రామీణ ప్రాంతాలలో పనిచేస్తున్న పారిశుద్ధ్య కార్మికుల వేతనాలు నేటికీ 8నెలలుగా అందకపోవడంతో కార్మికులు అర్ధాకలితో అలమటిస్తున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.రేషన్ కార్డులు పించన్లు ఇందిరమ్మ ఇళ్లు నిరుపేదలకు అందేవిధంగా చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేశారు.ధరణిలో సమస్యలను ఏకరువు పెట్టిన పూర్తి స్థాయిలో పరిస్కరించక పోవడం శోచనీయమన్నారు.గ్రామాల్లో ప్రత్యేక అధికారుల పాలనలో పారిశుద్ధ్య పనులు అటక్కెకినాయని, వర్షాకాలంలో తీసుకోవలసిన జాగ్రత్తలు ప్రజారోగ్యంపై దృష్టి పెట్టాలని కోరారు.కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలు వికలాంగులు వృద్ధుల పెన్షన్ పెంపు అమలు పరచడంలో నేటికీ నోచుకోక పోవడం ప్రభుత్వ పనితీరుకు నిదర్శనమన్నారు.కమిటీలతో కాలయాపన చేయడం మానుకొని సంక్షేమ పథకాలను అమలు పరిచేవిధంగా దృష్టిసారించాలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ సమావేశంలో మండల సహాయ కార్యదర్శి తూటి వెంకట్ రెడ్డి నాయకులు చిర్ర వెంకన్నగౌడ్,చిర్ర సత్యనారాయణ,శ్రీరాం వెంకటేశ్వర్లు,యాసంవెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## కేంద్ర బడ్జెట్ లో తెలంగాణకు తీవ్ర అన్యాయం

**- కేంద్ర మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు వెంటనే రాజీనామా చేయాలి - బిఆర్ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు బేతమల చంద్రయ్య**



**తొలి అక్షరం/ఇనుగుర్తి,జూలై23:** తెలుగు కోడలు కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ తెలంగాణ రాష్ట్రానికి కూడా ఏమైనా భారీగా బడ్జెట్ లో నిధులు కేటాయిస్తారని ఆశించామని, కానీ దక్కింది శూన్యం అని ఇనుగుర్తి గ్రామ టీఆర్ఎస్ గ్రామపాటి అధ్యక్షులు బేతమల్ల చంద్రయ్య అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 48 లక్షల 21 వేల కోట్లతో బడ్జెట్ పెట్టినప్పటికీ కేవలం కొన్ని రాష్ట్రాలకు మాత్రమే పెద్దపీట వేశారన్నారు. బడ్జెట్ మొత్తంలో తెలంగాణ ప్రస్తావన లేకపోవడం బాధాకరం అన్నారు. తెలంగాణ రాష్ట్రానికి మరొకసారి దక్కింది గుండు సున్నానే అన్నారు. బడ్జెట్ లో ములుగు యూనివర్సిటీకి అదనపు నిధులు, బయ్యారం స్టీల్ ఫ్యాక్టరీ కాజీపేటలో రైల్వే కోచ్ ఫ్యాక్టరీ ఊసే లేదన్నారు. బడ్జెట్లో తెలంగాణ అనే పదాన్నే వాడలేదని, ఏపి, బీహార్ రాష్ట్రాలకు భారీగా నిధులిచ్చి తెలంగాణ రాష్ట్రాన్ని మరచారని, కొట్లాడి తెచ్చుకున్న తెలంగాణ ఆత్మగౌరవంపై దెబ్బతీసిందని, బిజెపి ఎంపీలు ఎందుకు మౌనంగా ఉన్నారో చెప్పాలని, ఇది ముమ్మాటికీ కక్ష పూరిత రాజకీయమే దీనికి కారణమని, తెలంగాణ రాష్ట్రంపై బిజెపి ప్రభుత్వానికి ప్రేమ లేదని, కేంద్ర మంత్రులైన కిషన్ రెడ్డి, బండి సంజయ్ లు వెంటనే రాజీనామా చేయాలని ఆయన డిమాండ్ చేశారు.

## షరతులు లేని రుణమాఫీ చేయాలి

**- బిజెపి మండల కార్యవర్గ సమావేశంలో తీర్మానం**



**తొలి అక్షరం/పాపన్నపేట,జూలై23:** రాష్ట్ర ప్రభుత్వం రైతు రుణమాఫీ పూర్తిగా చేయకుండా షరతులకు తో కూడిన రుణమాఫీ చేయడం వల్ల రైతులు నానా ఇబ్బందులు పడుతున్నారని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు పరిణిత పేర్కొన్నారు. మంగళవారం మండల కేంద్రమైన పాపన్నపేటలో బిజెపి కార్యవర్గ సమావేశం మండల శాఖ అధ్యక్షులు బికొండ రాములు ఆధ్వర్యంలో నిర్వహించారు. పలు తీర్మానాలు చేశారు.కామారెడ్డిలో రాష్ట్ర ముఖ్యమంత్రి ఇచ్చిన బీసీ డిక్లరేషన్ వాగ్దానం అమలు చేయాలన్నారు.మండలంలో రెండు గురుకుల పాఠశాలలను ఏర్పాటు చేయాలని,రామతీర్థం సమీపంలో మంజీరా పై ఉన్న వంతెన నుండి పాపన్నపేట వరకు రోడ్డునుపూర్తి చేయాలన్నారు. ఏడుపాయలలో శాశ్వత నిర్మాణలు చేపట్టాలని, పాపన్నపేట మండల కేంద్రంలో బాలికల పాఠశాలను ఏర్పాటు చేయాలని,గణపురం ఆనకట్ట ఎత్తు పెంచాలని,గతంలో పట్టా ఉన్న భూములను ధరణి ద్వారా అసైన్మెంట్ గా మార్చిన విధానాన్ని తొలగించి రైతులకు రైతు రుణాలు అందే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల శాఖ అధ్యక్షులు బికొండ రాములు, కిసాన్ మోర్చా అధ్యక్షులు బైండ్ల సత్య నారాయణ,జిల్లా కన్వీనర్ మల్లెం నారాయణ, జిల్లా బిజెపి నాయకులు నరేష్,కిసాన్ మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి నాగిరెడ్డి,మాజీ సర్పంచులు ఇమ్మానియేల్, చంద్రన్న, బొక్కల భాగేష్ తదితరులు పాల్గొన్నారు.

## దేశ ప్రజల ఆకాంక్షలకు అద్దం పట్టిన బడ్జెట్

**- బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు బింగి రమేష్ యాదవ్**




**తొలి అక్షరం/మరిపెడ,జూలై23:** మోదీ ప్రభుత్వం మూడో టర్మ్‌లో 2024-25 ఆర్థిక సంవత్సరానికి ప్రవేశపెట్టిన తొలి బడ్జెట్ దేశ తక్షణావసరాలను తీర్చడంతో పాటు దీర్ఘకాల వృద్ధికి, మౌలిక వసతుల కల్పనకు బాటలు వేస్తుందని భారతీయ జనతా పార్టీ జిల్లా కార్యవర్గ సభ్యులు బింగి రమేష్ యాదవ్ పేర్కొన్నారు. ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ సమ్మిళిత వృద్ధిని ప్రతిబింబించేలా ఉందని చెప్పారు.మౌలిక వసతులకు పెద్దపీట వేస్తూ, వినూత్న సాంకేతికతకు పట్టం కడుతూ వ్యూహాత్మక పెట్టుబడులతో వృద్ధిని పరుగులు పెట్టించే దిశగా బడ్జెట్ దిశానిర్దేశం చేసేలా ఉందని వ్యాఖ్యానించారు. పౌరులకు నాణ్యమైన జీవితాలు అందించడంతో పాటు ఉపాధి కల్పనకు ఊతం ఇచ్చేలా ఉందని చెప్పారు. ఈ బడ్జెట్ గ్రామీణాభివృద్ధి, పేదరిక నిర్మూలన, మహిళా సంక్షేమం, యువత, దళితులు, గిరిజనుల సంక్షేమానికి దిక్సూచీలా ఉందని ప్రశంసించారు.

## చిన్న మధ్య తరహా పరిశ్రమల స్థాపన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- మహబూబాబాద్ జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సత్యనారాయణ**

**తొలి అక్షరం/రాష్ట్ర ప్రతినిధి(పి.సైదులు),జూలై23:** సూక్ష్మ,చిన్న,మధ్య తరహా పరిశ్రమల స్థాపన అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలనీ మహబూబాబాద్ జిల్లా పరిశ్రమల శాఖ జనరల్ మేనేజర్ సత్యనారాయణ పిలుపునిచ్చారు. మంగళవారం స్థానిక కార్యాలయం లో ఆయన మాట్లాడుతూ...పారిశ్రామిక రంగం అభివృద్ధికి తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సహాయ సహకారాలు అందిస్తుందనీ తెలిపారు.సూక్ష్మ,చిన్న, మధ్య తరహా పరిశ్రమల స్థాపనకు తక్కువ మూలధన వ్యయంతో అధిక ఉపాధి అవకాశాలు కలిపిస్తూ గ్రామీణ, వెనుకబడిన ప్రాంతాల పారిశ్రామీకరణకు ఉపయోగ పడుతుందని అన్నారు. ఇందులో భాగంగా రైస్ మిల్, అగర బత్తుల ప్యాక్టరీ,సుగంధ ద్రవ్యాలు,కోల్డ్ స్టోరేజ్,స్టన్ క్లర్శర్,ఇటుకల పరిశ్రమ, కారం - పసుపు పరిశ్రమ, కోళ్ళ ఫారాలు ఇలా ఏదో ఒక్క పరిశ్రమని పెట్టుకోవచ్చని ఆయన తెలిపారు.



## పోలీసులు ఓచ్చే.. బియ్యం ఓచ్చే.. ఇంటికి కరెంటు ఓచ్చే...





**తొలి అక్షరం/రాష్ట్ర బ్యూరో(సాంబ),జూలై23:** డోర్నకల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని గొల్లచర్ల గ్రామం లో నివాసం ఉంటున్న సూరబోయిన రాములమ్మ (80) ఎవరు పట్టించుకోని పరిస్థితి లో ఉందని తెలుసుకొని మహబూబాబాద్ జిల్లా ఎస్పీ సుధీర్ రాంనాథ్ కేకన్ ఆదేశాలమేరకు డోర్నకల్ సీఐ ఉపేందర్, ఎస్.ఐ సంతోష్ తనకు ఒక నెలకు సరిపోయే విధంగా బియ్యం,రేషన్ అందించడం జరిగింది.అదే విధంగా కరెంటు లేక చీకటిలో ఇబ్బంది పడకుండా కరెంటు డిపార్ట్మెంట్ వారితో మాట్లాడి కరెంటు వచ్చేలా చర్యలు తీసుకున్నారు.రెండు రోజుల్లో పూర్తి కరెంటు కనెక్షన్ ఇప్పిస్తామన్నారు. ప్రతీ నెల కావలసిన రేషన్ అందిస్తాం అని సీఐ ఉపేందర్ హామీ ఇచ్చారు. ప్రజలపై చూపిస్తున్న ప్రేమభిమానాలా పట్ల హర్షం వ్యక్తం చేస్తున్న జిల్లా ప్రజలు.

## చంద్రశేఖర్‌కు సంతాప సభ

**తొలి అక్షరం/నరసింహులపేట,జూలై23:** సిపిఐ ఎంఎల్ మాస్ లైన్ కేంద్ర కమిటీ కంట్రోల్ కనెక్షన్ చైర్మన్ పార్టీ సీనియర్ నాయకుడు విప్లవ పోరాట యోధులు బకామ్రేడ్ రాయల చంద్రశేఖర్.నరసింహుల పేట మండల కేంద్రంలో మంగళవారంజరిగిన సంతాప సభలో పార్టీ శ్రేణులు ఆయన చిత్రపటానికి పూలతో నివాళులర్పించడం జరిగింది. ఈ సందర్భంగా పార్టీ సీనియర్ నాయకులు బండపల్లి వెంకటేశ్వర్లు, ముంజం పల్లి వీరన్నలు మాట్లాడుతూ కామ్రేడ్ చంద్రశేఖర్ అన్నది చారిత్రాత్మకంగా పార్టీ కుటుంబం. వారి పెదనాన్న వారి తండ్రి వారి అన్నదమ్ములు మొత్తం పార్టీ అభివృద్ధి కోసం కృషి చేసి అమరులైన వారే. గత 45 సంవత్సరాల నుండి కామ్రేడ్ చంద్రశేఖరన్న అలుపెరుగని యోధుడిగా పార్టీ అభివృద్ధి కోసం కృషి చేశారు. పేద ప్రజల పక్షపాతిగా రైతాంగ పోరాటాల్లో ప్రత్యక్షంగా పాల్గొని పార్టీ నిర్మాణం చేశారు. అందరితో కలివిడిగా కలుపుగోలుతనంగా ఉంటూ ఎల్లవేళలా తన వ్యక్తిగత ప్రయోజనాల కంటే పార్టీ ప్రయోజనాల కె ప్రాధాన్యత ఇచ్చేవారు. తనకంటూ వ్యక్తిగత ఆస్తి లేదు. వారసత్వంగా సంక్రమించిన స్వల్పమైన ఆస్తి తప్ప. సామాన్య మధ్యతరగతి జీవితాన్ని అనుభవించారు. అందరితోనే కలివిడిగా కలుపుగోలుతనంగా ఉండే కామ్రేడ్ చంద్ర శేఖరన్న మృతి చెందడం చాలా బాధాకరమైన విషయం అన్నారు. ఆయన ఆశయ సాధన కోసం కృషి చేస్తూ, పార్టీ నిర్మాణాన్ని బలోపేతం చేయడమే ఆయనకు మనం ఇచ్చే సరైన నివాళులు అని అన్నారు. ఇంకా ఈ కార్యక్రమంలో బక్కయ్య, మల్లేష్ యాదవ్, రమేష్, మోహన్, కృష్ణమూర్తి, వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని కలిసిన ఎడవెల్లి భూపాల్ రెడ్డి



**తొలి అక్షరం/పెద్దవంగర,జూలై23:** పెద్దవంగర పోలీస్ స్టేషన్ కు నూతనంగా వచ్చిన ఎస్సై ఉపేందర్ ను కాంగ్రెస్ సేవాదళ్ జిల్లా అధ్యక్షుడు ఎడవెల్లి భూపాల్ రెడ్డి మంగళవారం ఎస్సైని స్థానిక పోలీస్ స్టేషన్లో కలిసి పుష్ప గుచ్చు అందించి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు.ఈ సందర్భంగా ఎస్సై ఉపేందర్ మాట్లాడుతూ..తనపై మరింత బాధ్యత పెరిగిందని,పెండింగ్ కేసులను త్వరగా పరిష్కరిస్తామని,వివిధ పనుల కోసం పోలీస్ స్టేషన్ కు వచ్చే ప్రజల సమస్యలను తెలుసుకుని వెంటనే పరిష్కరిస్తామని తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆదిరెడ్డి, అశ్రఫ్, కిషోర్,వీరన్న,రాజు, వెంకన్న,సతీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఔషధ మొక్కల పెంపకంతో సంపూర్ణ ఆరోగ్యం

**- వందేమాతరం పౌండేషన్ వ్యవస్థపాకులు రవీందర్**



**తొలి అక్షరం/పెద్ద వంగర,జూలై23:** పరిపూర్ణమైన ఆరోగ్యానికి, జ్ఞాపకశక్తికి, సామర్థ్యం మెరుగుదలకు ఉపయోగపడే ఔషద మొక్కల ప్రాధాన్యత ను విద్యార్థులకు జిల్లా పరిషత్ పెద్ద వంగర పాఠశాలలో మంగళవారం ఏర్పాటు చేసిన స్కూల్ ఎర్త్ క్లబ్ - యంగ్ ఎర్త్ లీడర్ల సమావేశం లో వందేమాతరం పౌండేషన్ వ్యవస్థపాకులు రవీందర్ ముఖ్య అతిధి గా పాల్గొని పిల్లలకు వివరించారు.మొక్కల లీడర్ ప్రోగ్రామ్ లో భాగంగా కౌన్సిల్ ఫర్ గ్రీన్ రివాల్యూవేషన్ కో ఆర్డినేటర్ నగేష్ మాట్లాడుతూ.... మొక్కల రక్షణ, మొక్కలు పెంచే విధానంపై గ్రీన్ రెవల్యూషన్ పర్యావరణ సంస్థ నుండి అవగాహణ కల్పించారు. పాఠశాలకు ఔషధ మొక్కలు తులసి, తమలపాకు, సరస్వతి మొక్క, ఉసిరి, గోరెంటాకు, అలోవెరా మొక్కలను పాఠశాల ప్రధానోపాధ్యాయులు బి. శ్రీనివాస్ కు అందజేశారు.పాఠశాల ప్రాంగణంలో ఎర్త్ క్షబ్ సభ్యులు మెడిసినల్ గార్డెన్ న్ ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో సిజిఆర్ జిల్లా బాధ్యులు మామిడి శంకర్,మెంటార్ ఉపాధ్యాయు శ్రీధర్,ఉపాధ్యాయుల బృందం,లీడ్ ఎర్త్ లీడర్స్,విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

## సమగ్ర అభివృద్ధిపై సిపిఐ పార్టీ ఆధ్వర్యంలో నిరంతర పోరాటం

**- సిపిఐ రాష్ట్ర కమిటీ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు1**


**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూలై23:** భారత కమ్యూనిస్టు పార్టీ (సిపిఐ) ఆధ్వర్యంలో తొర్రూర్ మండల కేంద్రంలోని మహాత్మా గాంధీ సెంటర్లో జిల్లా సమితి పిలుపుమేరకు ఈరోజు జిల్లా సమగ్ర అభివృద్ధికై మరియు మండల సమగ్ర అభివృద్ధికై పట్టణ కేంద్రంలో నిర్వహించిన నిరసన కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ సభ్యులు తమ్మెర విశ్వేశ్వరరావు పాల్గొని మాట్లాడుతూ... జిల్లాలోని వివిధ మండలాల్లో ఉన్న సమస్యలు రైతగా కార్మికుల సమస్యలు కొత్త రేషన్ కార్డ్స్, ఒంటరి మహిళ వృద్ధాప్యం పెన్షన్స్, ఆకాంక్షలు లేకుండా రుణమాఫీ,పోడు భూములు,ఇందిరమ్మ ఇండ్లు తొర్రూరు పట్టణ కేంద్రంలోని నిర్మించి ఉన్న డబల్ బెడ్ రూములు పేదలకు ఇవ్వాలని అంతర్గత రోడ్లు,డ్రైనేజీ సమస్యను పరిష్కరించాలని డంపింగ్ యాడును ఏర్పాటు చేయాలని గ్రీన్ ల్యాండ్ లా పరిరక్షణకై మరియు మున్సిపాలిటీలోని అభివృద్ధి పనులకు విధులు విడుదల చేసి పట్టణ అభివృద్ధికి తోడ్పడలని వారు కోరారు అలాగే ఈనెల 31న జిల్లా సమగ్ర అభివృద్ధికై చలో కలెక్టరేట్ ను జయప్రదం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో సిపిఐ మండల కార్యదర్శి బందు మహేందర్ సహాయ కార్యదర్శిపేరబోయిన కిరణ్ కుమార్ వ్యవసాయ కార్మిక జిల్లా నాయకులు గణపురం లక్ష్మణ్ సిపి పట్టణ నాయకులు ముద్రబోయిన వెంకన్న మంగళపల్లి యాకయ్య బిక్షపతి వెంకన్నతదితరులు పాల్గొన్నారు.



# గీత కార్మికులకు - కాటమయ్య రక్షణ

**- బడ్జెట్‌లో అధిక నిధులు కేటాయించాలి - గౌడ సంఘం గ్రామ సొసైటీ అధ్యక్షులు గాడిపెల్లి రవీందర్ గౌడ్**

**తొలి అక్షరం/నర్సింహులపేట,జూలై23:** తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం పైలట్ ప్రాజెక్టుగా కల్లుగీత కార్మికుల కోసం "కాటమయ్య రక్షణ కవచం" అనే పథకాన్ని మొదలుపెట్టిన సందర్భంగా నరసింహులపేట గౌడ సంఘం సొసైటీ అధ్యక్షులు గాడిపెల్లి రవీందర్ గౌడ్ ఇట్టి పథకం చాలా హర్షించదగ్గ విషయమని దాదాపు తెలంగాణ రాష్ట్రంలో కల్లుగీత వృత్తిపై ఐదు లక్షల కుటుంబాలు ఆధారపడి జీవనాన్ని కొనసాగిస్తున్నారని ఈ పథకం అట్టి కుటుంబాల రక్షణకు ఎంతో భరోసా కల్పిస్తుందని దీనికి రాష్ట్ర ప్రభుత్వానికి గౌడ కల్లుగీత కార్మికుల తరుపున ధన్య వాదాలు తెలియజేస్తూ వెంటనే పథకాన్ని రాష్ట్రమంతటా అమలు పరచే విధంగా చూడాలని మరి అదే విధంగా గీత కార్మికులు ఎదు ర్కొంటున్న మరో ముఖ్యమైన సమస్యకు పరిష్కారా మార్గంగా వారి కి ద్విచక్ర వాహనాలు అందజేసి, అర్హులైన ప్రతి గీత కార్మికునికి పింఛన్లు వెంటనే మంజూరు చేసి గీతా కార్మికులను ఆదుకోవాలని త్వరలో జరగబోతున్న అసెంబ్లీ సమావేశాలలో వీటిపై చర్చించి బడ్జెట్లో అధిక మొత్తంలో గీత కార్మికుల సంక్షేమానికై ప్రభుత్వం మానవతా దృక్పథంతో నిధులు కేటాయించే విధంగా కార్యచరణ రూపొందించాలని గౌడ సంఘం గ్రామ సొసైటీ అధ్యక్షులు గాడి పెల్లి రవీందర్ గౌడ్ మంగళవారం తొర్రూర్ ఎక్సైజ్ మరియు ప్రొహిబిషన్ సీఐ కొత్త తిరుపతినీ కలిసి ప్రభుత్వానికి ఇట్టి విషయా లను తెలపాలని వినతి పత్రం రూపంలో అందజేయడం జరిగింది.



# చినుకు పడితే సిసి రోడ్డంతా చిత్తడే చిత్తడి

**- సైడ్ డ్రైనేజీ కాలువ లేక నాన్న ఇబ్బందులు - రోడ్లపై పశువులు కట్టు వేస్తున్న దృశ్యం - గ్రామాలలో బ్లీచింగ్ పౌడర్ జాడ ఎక్కడ - పట్టి పట్టనట్టు వ్యవహరిస్తున్న సంబంధిత శాఖ అధికారులు**

**తొలి అక్షరం/నరసింహులపేట,జూలై23:** మండలంలోని అన్ని గ్రామాలలో గత మూడు రోజుల నుండి మామూలుగకురుస్తున్న వర్షం వలన రోడ్లపై నీళ్లు ఆగడం వలన ప్రజలు నడవలేని పరిస్థితుల్లో ఉన్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు సీసీ రోడ్డు సందు బజార్ లో ఉన్న ఇండ్లలకు ప్రధాన రహదారి ఎంత అవసరమో మురికి కాలువ కూడా అంతే అవసరం కానీ మండల కేంద్రంలో సంబంధిత అధికారులు అభివృద్ధిపై చిన్నచూపు చూస్తున్నారని గ్రామ ప్రజలు వాపోతున్నారు ఆదివారంకురిసిన చిన్నపాటి వర్షానికి మండల కేంద్రంలో పలు విధుల్లోకి సైడ్ కాలువ లేక నీటితో నిండిపోయాయి ఇంటి ముందర ఉన్న సిసి రోడ్ అంతా మురికి నీరై రోజుల తరబడి నిలువ ఉండి ఈగలు దోమలు దాడితో దుర్వాసనలతో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారు ఇంటి



నుంచి పిల్లలు వృద్ధులు బయటకు రావాలంట జంకుతున్నారు మండలంలోని కొన్ని తండాలలో రోడ్లపై ఇష్టాసారంగా ఆవులు గేదెలతోపాటు వివిధ పశువులను కట్టివేసి రోడ్లు మొత్తం కరాబ్ చేస్తున్నారని తండవాసులు తెలుపుతున్నారు కట్టేసిన వారిపై చర్యలు తీసుకోవాలని కోరుతున్నాను అన్ని గ్రామాలలో వివిధ



తండాలలో బ్లీచింగ్ పౌడర్ చెల్లించాలని మండల ప్రజలు కోరుతున్నారు ఇప్పటికైనా ఉన్నతాధికారుల స్పందించి శాశ్వత పరిష్కారం కావాలని గ్రామస్తులు వేడుకుంటున్నారు.

# నర్సంపేట కోర్ట్ ప్రాంగాణంలో చెట్లు నాటిన న్యాయమూర్తి

**- పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత: న్యాయమూర్తి శిరీష పిలుపు**



**తొలి అక్షరం/నర్సంపేట,జూలై23:** నర్సంపేట కోర్టు ప్రాంగాణంలో బార్ అస్సోసియేషన్ ప్రెసిడెంట్ శ్రీ పుట్టపాక.రవి మరియు అడ్వకేట్ బృందం ఆధ్వర్యంలో ముఖ్య అతిధిగా ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి శ్రీమతి శిరీష గారి చేతుల మీదుగా చెట్లు నటినారు, ఈ సందర్భంగా న్యాయమూర్తి గారు మాట్లాడుతూ పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యతగా ఉండాలని, చెట్లను పెంచడం వల్ల స్వచ్ఛమైన గాలి వస్తుందని చెప్పారు, బార్ అసోసియేషన్ అధ్యక్షులు పీ.రవి మాట్లాడుతు వృక్ష సంపద పెట్టడమే కాకుండా ప్రతి రోజు నీరు పోసి కాపాడాలని మంచి స్వచ్ఛమైన గాలి వల్ల అనారోగ్యం కాకుండా వాటిక్రింద నీడ కూడా ఉపయోగ పడుతాయని చెప్పారు మొక్కలను కాపాడే బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉండాలని చెప్పారు, కార్యక్రమంలో న్యాయవాదులు తోగరు నరసింహ రెడ్డి, దొంతి. సాంబయ్య, నారాగోని. రమేష్, దాస్యం. రంగనాధ స్వామి, సూరయ్య, పాషా, కంసాని.అశోక్, బండి. శివ, కోర్టు ఉద్యోగు సిబ్బంది, కోర్టు పోలీస్ శాఖ వారు తదితరులు పాల్గొని కార్యక్రమం జయప్రదం చేశారు.

# కేంద్ర బడ్జెట్‌లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం..

**● ఇది కుర్సీ బచావో బడ్జెట్ ● దీనిని మేము ప్రతిఘటిస్తాం ● పార్లమెంట్‌లో మా వాణి వినిపిస్తాం ● పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య**

**తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి, జూలై 23:** కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం చేసిందని, కుర్సీ బచావో బడ్జెట్ అని వరంగల్ పార్లమెంట్ సభ్యురాలు డాక్టర్ కడియం కావ్య తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. మంగళవారం ఢిల్లీలో జరిగిన మీడియా సమావేశంలో ఎంపీ డాక్టర్ కడియం కావ్య మాట్లాడుతూ.. ఎన్డీఏ ప్రభుత్వం నిలువడానికి బీహార్ ఏపీ లకు తాయిలాలు ఇచ్చారన్నారు. తమ కూటమి నిలిచేందుకే సంతృప్తి వాద రాజకీయాలు అనుసరిస్తున్నారని విమర్శించారు. ఇదంతా బీజేపీ క్విడ్ ప్రో కో వ్యవస్థను నడుపుతున్నట్టు ఉందన్నారు. కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రానికి తీరని అన్యాయం జరిగిందని అన్నారు. రాష్ట్ర విభజన సందర్భంగా తెలంగాణకు ఇచ్చిన హామీలపై ఎలాంటి కేటాయింపులు లేకపోవడం బాధాకరమన్నారు. గత పదేండ్లలో బీజేపీ, బీఆర్ ఎస్ లు రాష్ట్రానికి తీరని అన్యాయం చేశాయన్నారు. రైల్వే కోచ్ ఫ్యాక్టరీ, బయ్యారం ఉక్కు ఫ్యాక్టరీ, ఓవర్ హాల్ యూనిట్, నిరుద్యోగులకు ఉద్యోగాలు, ఇక్కడి ప్రాజెక్టులకు జాతీయ హెూదా బిజెపికి పట్టవని విమర్శించారు. తెలంగాణ పుట్టుకను ఇష్టపడని ప్రధాని మోడీ అధికారంలోకి వచ్చిన నాటి నుంచి తెలంగాణపై వివక్ష కొనసాగిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన బడ్జెట్ లో మరో సారి తెలంగాణ రాష్ట్రానికి మొండి చేయి చూపించారని, ప్రతి సారిలాగే ఈ సారి కూడా కేంద్రం తెలంగాణ పట్ల వివక్ష కొనసాగించిందని ఆవేదన వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజలకు బిజెపి మంత్రులు కిషన్ రెడ్డి, బండి సంజయ్ లతో పాటు ఇక్కడ గెలిచిన బీజేపీ ఎంపీలు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత పదేండ్లలో బిజెపి బీఆర్ఎస్ లు రాష్ట్రానికి తీరని అన్యాయం చేశాయన్నారు. దీనిని తాము ప్రతిఘటిస్తామని, పార్లమెంట్ లో మా వాణి వినిపిస్తామని ఈ సందర్భంగా స్పష్టం చేశారు.

# కేసముద్రం మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక



**తొలి అక్షరం/కేసముద్రం(మహబూబాబాద్), జూలై 23:** మహబూబాబాద్ జిల్లా కేసముద్రం మండలంలో మండల ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీ ఎన్నిక జరిగిం ది. ఈ మేరకు కేసముద్రం స్టేషన్ ఉప్పరపల్లి రోడ్డులో గల లక్ష్మి సాయి గార్డెన్స్ లో ఫోటో అండ్ వీడియో గ్రాఫర్స్ అసోసియేషన్ నూతన కమిటీని ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశానికి కేసముద్రం మండల మాజీ అధ్యక్షులు మడుపు సత్యం అధ్యక్షత వహించంగా, ముఖ్య అతిథులుగా మానుకోట జిల్లా అసోసియేషన్ జిల్లా ప్రధాన కార్యదర్శి బొమోజు వెంకన్న చారి, మరియు జిల్లా కోశాధికారి గంగుల యాదగిరి, మండల గౌరవ అధ్యక్షులు అనుమాస కుమార్ మరియు మాజీ కార్యవర్గ సభ్యులు, మండల ఫోటో వీడియో గ్రాఫర్స్ పాల్గొన్నారు. అందరి సమక్షంలో ఏకగ్రీవంగా నూతన పి ఎస్ టి లను ఎన్నుకోవడం జరిగింది. నూతన అధ్యక్షులు కుర్ల నగేష్ , కోశాధికారిగా బొల్లు సంపత్ , ప్రధాన కార్యదర్శిగా చందు దామోదర్ , ఉపాధ్యక్షులుగా ఎండి రజాక్ ను ఎన్నుకోవడం జరిగింది. ఈ సమావేశంలో కేసముద్రం ఫోటో అండ్ వీడియో గ్రాఫర్ లు పాల్గొన్నారు.

# కేంద్ర బడ్జెట్‌లో బిజెపి ప్రభుత్వం తెలంగాణకు 'గాడిద గుడ్డు" ఇచ్చింది..!

**● వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్**



**తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి, జూలై 23:** తెలంగాణ నుండి ఇద్దరు కేంద్ర మంత్రులు, ఆరుగురు ఎంపీలు ఉన్నాక కూడా తెలంగాణ రాష్ట్రానికి కేంద్ర బడ్జెట్ లో తెలంగాణ రాష్ట్రంపై వారికున్న చిన్నచూపు(గుండు సున్నా) తెలియజేస్తుందని వర్ధన్నపేట ఎమ్మెల్యే కేఆర్ నాగరాజ్ ఒక ప్రకటన లో దుయ్యబట్టారు. 16 స్థానాలు ఉన్న ఏపీ, బిహార్‌కు నిధులు దక్కాయి. తెలంగాణలో మాత్రం ఏం జరిగిందో ప్రజలు గమనించాలని, ఏపీకి ఎక్కువ నిధులు ఇచ్చినందుకు మాకు బాధలేదు సోదర రాష్ట్రంగా ఏపీ బాగుండాలని కోరుకుంటాం.. కానీ మిగతా రాష్ట్రాలను చిన్నచూపు చూడడం బాధాకరం ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టంపేరు చెప్పారు కానీ.. తెలంగాణ డిమాండ్లను మాత్రం పట్టించుకోలేదు. తెలంగాణ కు "గాడిద గుడ్డే" అన్న చందంగా కేటాయింపులు ఉన్నాయని, ప్రధాని మోదీకి ఆదాని,అంబానీ ల మీద ఉన్న ప్రేమ "తెలంగాణ" పై లేదనడానికి ఇదే నిదర్శనం అన్నారు. మూడుసార్లు అధికారం చేపట్టిన మోడీ సర్కార్ తెలంగాణకు ఈ బడ్జెట్ లో కూడా తీరని అన్యాయం చేశారని ఆవేదన వ్యక్తం చేశారు.

# అంగన్వాడీ సెంటర్లో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం




**తొలి అక్షరం/తొర్రూర్ రూరల్,జూలై23:** తొర్రూర్ మండలంలోని మాటేడు గ్రామపంచాయతీ పరిధిలోని ఐసిడిఎస్ ఆధ్వర్యంలో అమ్మ మాట అంగన్వాడి బాట ప్రోగ్రాం లో ఐసిడిఎస్ ఏసిడిపిఓ ఇందిరమ్మ పాల్గొని మాట్లాడుతూ పిల్లలందరినీ అంగన్వాడి సెంటర్లకు పంపించాలని తల్లిదండ్రులను గ్రామస్తులను ప్రభుత్వం ప్రవేశపెట్టే ప్రీ స్కూల్ కార్యక్రమాలను వినియోగించుకొని పిల్లలకు ఆటపాటల ద్వారా విద్యను అందించడమే అంగన్వాడి లక్ష్యం అని అన్నారు.ఈ కార్యక్రమంలోసెక్టార్ సూపర్వైజర్ జి.సునీత గ్రామపంచాయతీ కార్యదర్శి, అంగన్వాడి టీచర్లు, ఆశ వర్కర్లు తల్లులు తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

## నూతన ఎస్సైని కలిసిన జిలకర యాలాద్రి




**తొలి అక్షరం/నెల్లికుదురు,జూలై23:**నెల్లికుదురు మండల నూతన సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ చిర్ర రమేష్ బాబు ను తెలంగాణ మలి దశ ఉద్యమా నాయకులు, మార్కెట్ కమిటీ మాజీ వైస్ చైర్మన్ జిలకర యాలాద్రి కలిసిన బోకే ఇచ్చి శు భాకాంక్షలు తెలిపారు.మండల ప్రజలకు రమేష్ బాబు సేవలు శాంతి భద్రతలను కాపాడుటలో స్ఫూర్తి దాయకంగా నిలిచి పోతాయని ఈ సందర్భంగా ఆకాంక్షించారు.

# ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలు అందించాలి

**● హనుమకొండ జిల్లా కలెక్టర్ ప్రావిణ్య**

**తొలి అక్షరం/హనుమకొండ ప్రతినిధి, జూలై 23:** ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు, బాలింతలు, నవజాత శిశువులకు మెరుగైన వైద్య సేవలను వైద్యులు సిబ్బంది అందించాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ పి. ప్రావీణ్య ఆదేశించారు. మంగళవారం హనుమకొండ లోని ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రిని జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఆసుపత్రిలో ఇన్ పేషంట్, ఔట్ పేషంట్, నవజాత శిశువులకు అందిస్తున్న వైద్య సేవల గదులతోపాటు ల్యాబ్ ను కలెక్టర్ పరిశీలించారు. వైద్య సేవలకు సంబంధించిన పలు రికార్డులను కలెక్టర్ తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఏవైనా ఇబ్బందులు ఉన్నాయా అని కలెక్టర్ ఆరా తీశారు. ఏవైనా సమస్యలు ఉన్నట్లయితే తన దృష్టికి తీసుకురావాలని కలెక్టర్ సూచించారు. సమీకృత సలహా పరీక్ష(ఐసీటీసీ) కేంద్రాన్ని, అదే విధంగా ఆసుపత్రిలోని హెచ్ఐవి టెస్ట్ సెంటర్ను కలెక్టర్ పరిశీలించారు. ఆసుపత్రిలోని ఐపి, ఓపీ సంఖ్యను కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రికి వచ్చే గర్భిణీలు బాలింతలు నవజాత శిశు వులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా వైద్య సేవలను అందించాలన్నారు. ఆసుపత్రిలో ఏవైన ఇబ్బందులు ఉంటే పరిష్కరించేందుకు చర్యలు చేపడతానని పేర్కొన్నారు. ఆరోగ్యశ్రీ పథకంలో వర్తించే వివిధ జబ్బులకు సంబంధించిన వివరాలతో కూడిన జాబితాను ప్రదర్శించేలా బోర్డులు ఏర్పాటు చేయాలన్నారు. ఆసుపత్రిలో విద్యుత్ అంతరాయం కలిగినప్పుడు ఆటోమెటిక్ గా జనరేటర్ లు పనిచేసేటట్టు చర్యలు చేపట్టాలన్నారు. ఈ సందర్భంగా వైద్యులు, సిబ్బందికి పలు సలహాలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా హనుమకొండ ప్రభుత్వ ప్రసూతి ఆసుపత్రి సూపరింటెండెంట్ డాక్టర్ విజయలక్ష్మి, ఇతర వైద్యులు సిబ్బంది పాల్గొన్నారు.





## నేపాల్‌పై ఘన విజయం.. సెమీస్‌కు దూసుకెళ్లిన భారత్

దంబుల్లా: మహిళల టీ20 ఆసియాకప్ మెగా టోర్నీలో భాగంగా నేపాల్‌తో జరిగిన ఆఖరి లీగ్ మ్యాచ్‌లో భారత్ ఘన విజయం సాధించింది. 82 పరుగుల భారీ తేడాతో గెలుపొంది సెమీస్‌కు దూసుకెళ్లింది.ఇప్పటి వరకు ఆడిన మూడు మ్యాచ్‌ల్లోనూ విజయకేతనం ఎగుర వేసింది. 179 పరుగుల లక్ష్య ఛేదనకు దిగిన నేపాల్ 20 ఓవర్లలో 9 వికెట్లు కోల్పోయి 96 పరుగులకే పరిమితమైంది. ప్రత్యర్థి నేపాల్ జట్టు భారత్‌కు ఏ పరిస్థితుల్లోనూ పోటీ ఇవ్వలేకపోయింది. ఓపెనర్ సీతా రానా మాగర్ (18) టాప్ స్కోరర్. భారత్ బౌలర్లలో దీప్తి శర్మ 3 వికెట్లు పడగొట్టగా రధా యాదవ్, అరుంధతి రెడ్డి చెరో 2 వికెట్లు, రేణుక సింగ్ ఒక వికెట్ తీశారు.అంతకుముందు టాస్ గెలిచి బ్యాటింగ్‌కు దిగిన భారత్ నిర్ణీత 20 ఓవర్లలో 3 వికెట్ల నష్టానికి 178 పరుగులు చేసింది. ఓపెనర్లలో షెఫాలీ వర్మ (81బీ 48 బంతుల్లో 12ఐ4, 1ఐ6) అర్ధశతకంతో చెలరేగగా..హేమలత (47బీ 42 బంతుల్లో 5ఐ4, 1ఐ6) విజృంభించింది. నేపాల్ బౌలర్లలో సీతారాన మగర్ 2 వికెట్లు పడగొట్టగా.. కబితా జోషి ఒక వికెట్ తీసింది.ఇన్నింగ్స్ ప్రారంభం నుంచే భారత్ బ్యాటర్లు దూకుడు ప్రదర్శించారు. తొలి ఓవర్‌లోనే రెండు ఫోర్ల సాయంతో 10 పరుగులు రాబట్టారు. ఓ వైపు క్రీజులో నిలదొక్కుకుంటూనే నేపాల్ బౌలర్లపై విరుచుకుపడ్డారు. బౌండరీల మోత మోగిస్తూ స్కోరు బోర్డును పరుగులు పెట్టించారు. భయంకరంగా మారిన ఈ జోడీని మగర్ విడగొట్టింది. జట్టు స్కోరు 122 పరుగుల వద్ద రుబీనాకి క్యాచ్ ఇచ్చి.. హేమలత పెవిలియన్‌కు చేరింది. ఆ తర్వాత క్రీజులోకి వచ్చిన సజన (10)తో కలిసి షెఫాలీ వర్మ మ్యాచ్‌ను ముందుకు తీసుకెళ్లింది. అయితే 15.3వ బంతికి షెఫాలీ స్టంపౌట్ అయ్యింది. ఈ వికెట్ కూడా మగర్‌కే దక్కింది. అక్కడికి స్వల్ప వ్యవధిలోనే సజన కూడా కబితా జోషి బౌలింగ్‌లో ఎల్బీగా వెనుదిరిగింది. చివర్లో రోడ్రిగ్స్ (28లిబీ 15 బంతుల్లో 5ఐ4), రిచా ఘోష్ (6బీ 3 బంతుల్లో 1ఐ4) దూకుడుగా ఆడటంతో.. భారత్ భారీ లక్ష్యాన్నే నిర్దేశించింది.తాజా విజయంతో గ్రూప్ ఏ నుంచిభారత్,పాకిస్థాన్‌జట్లు సెమీస్‌కు చేరగా.. నేపాల్, యూఏఈ టోర్నీ నుంచి నిష్క్రమించాయి.

## పారిస్ ఒలింపిక్స్‌లో కరోనా కలకలం



పారిస్ ఒలింపిక్స్ జూలై 26 నుంచి ప్రారంభం కానున్నాయి. ప్రపంచంలోని ఈ అతిపెద్ద క్రీడా ఈవెంట్ ప్రారంభానికి కేవలం 3 రోజులు మాత్రమే మిగిలి ఉంది.సన్నాహాలు చివరి దశలో ఉన్నాయి. ఇదిలా ఉంటే ఓ వార్త ఒలింపిక్ ఆర్గనైజింగ్ కమిటీలో మరియు క్రీడాకారుల్లో కలకలం రేపుతోంది. వాస్తవానికి కరోనా వైరస్ పారిస్ ఒలింపిక్స్‌లో అలజడి సృష్టించింది. దీని కారణంగా ఆటగాళు భయాందోళనలకు గురవుతున్నారు. అయితే కరోనా సోకిన వ్యక్తిని ఐసోలేషన్ కు పంపారు. ప్రస్తుతం ఆమె కోలుకుంటున్నది.ఆస్ట్రేలియా ఆటగాళ్లకు వ్యాధి సోకింది.%నివేదిక ప్రకారం ఆస్ట్రేలియన్ వాటర్ పోలో జట్టు సభ్యురాలు కరోనా బారిన పడింది. ఈ వార్తను ఆస్ట్రేలియా ఒలింపిక్ అసోసియేషన్ హెడ్ అన్నా మేయర్స్ ధృవీకరించారు. జూలై 23న వాటర్ పోలో టీమ్‌లోని ఒక సభ్యురాలికి కరోనా సోకినట్లు అతను ధృవీకరించాడు. అయితే అథ్లెట్ పేరును మాత్రం వెల్లడించలేదు. కరోనా సోకిన అథ్లెట్‌ను ఒంటరిగా ఉంచామని, ఆమెతో కలిసిన అథ్లెట్లందరినీ పర్యవేక్షిస్తున్నామని ఆయన చెప్పారు. సదరు అథ్లెట్లందరూ సామాజిక దూరాన్ని పాటిస్తున్నారు, మాస్కులు ధరిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. అయితే వ్యాధి సోకిన అథ్లెట్ శారీరకంగా బలహీనంగా లేదని, ఒంటరిగా ప్రాక్టీస్ చేస్తున్నదని మేయర్స్ చెప్పారు.చివరి ఒలింపిక్స్ 2020లో టోక్యోలో జరగాల్సి ఉంది. కానీ కరోనా కారణంగా 2021లో నిర్వహించబడింది. ఆ సమయంలో కరోనా గరిష్ట స్థాయికి చేరుకుంది మరియు ప్రపంచవ్యాప్తంగా ఈ అంటువ్యాధి కారణంగా లక్షల మరణాలు సంభవించాయి. ఈ కారణంగా టోక్యో 2021 చాలా తక్కువ మంది ప్రేక్షకుల సమక్షంలో పూర్తి ముందు జాగ్రత్తతో నిర్వహించబడింది. పారిస్ ఒలింపిక్స్‌లో ప్రపంచ నలుమూలల నుంచి క్రీడా ప్రేమికులు తరలిరానున్నారు. పారిస్ మరియు చుట్టుపక్కల నగరాల్లోని హోటళ్లు నిండినట్లు నివేదికలు ఉన్నాయి. అయితే ఇంతలో కరోనా కేసు నిర్వాహకులు మరియు అథ్లెట్ల ఆందోళనను పెంచబోతోంది.



## క్రికెట్‌లో 'ఆడజంట'.. నిశ్చితార్థంతో ఒక్కటయ్యేనంట

ప్రపంచ క్రికెట్‌లో మరో ప్రేమ జంట తమ బంధాన్ని అధికారికంగా ప్రకటించింది. కలిసి బతికేందుకు అబ్బాయే అవసరం లేదు అమ్మాయి చాలంటూ ఇంగ్లండ్ వికెట్ కీపర్ అమీ జోన్స్ తన గర్ల్‌ఫ్రెండ్‌తో ఎంగేజ్‌మెంట్ చేసుకుంది.మంగళవారం ఆస్ట్రేలియా మాజీ పేసర్ పీపా క్లియరీతో గామీ నిశ్చితార్థం సందడిగా జరిగింది.అలా ఈ క్రికెట్ జోడీ తమ అనుబంధాన్ని మరో మెట్టు ఎక్కించి అందర్నరీ ఆశ్చర్యపరిచింది. అనంతరం ఇద్దరూ కలిసి దిగిన ఫొటోను అమీ జోన్స్ సోషల్ మీడియాలో షేర్ చేసింది. ఆ ఫొటోకు ఇక ఎల్లప్పుడూ ఛీర్స్ అనే క్యాప్షన్ రాసింది. దాంతో, ఇద్దరికీ అభినందనలు తెలుపుతూ పోస్ట్‌లు పెడుతున్నారు.ఇంగ్లండ్ జట్టులో ప్రధాన ప్లేయర్ అయిన గామీ మూడు ఫార్మట్లలో అరంగేట్రం చేసింది. ఆమె ఇప్పటి వరకూ టెస్టుల్లో 116 , వన్డేల్లో 1,951, పొట్టి క్రికెట్‌లో 1,515 రన్స్ చేసింది. ఇక పీపా క్లియరీ విషయానికొస్తే ఆమె 2013-14 మధ్య ఆస్ట్రేలియాకు ఆడింది. మొత్తంగా 14 మ్యాచుల్లో 12 వికెట్లు పడగొట్టి తన సత్తా చాటింది. ప్రస్తుతం క్లియరీ బ్యాచిలర్ ఆఫ్ ఎడ్యుకేషన్ కోర్సు చదువుతోంది. అంతేకాదు ఆమెకు క్రికెట్ కోచింగ్‌లో సర్టిఫికెట్ కూడా ఉంది.

## గంభీర్ పర్యవేక్షణలో చమటోడుస్తున్న కుర్రాళ్ళు



మూడు టీ20ల సిరీస్ కోసం భారత జట్టు సోమవారం శ్రీలంక బయలుదేరింది. ఈరోజు సూర్యకుమార్ యాదవ్ సారథ్యంలోని జట్టు కొత్త ప్రధాన కోచ్ గౌతమ్ గంభీర్ పర్యవేక్షణలో టీ20 సిరీస్‌కు సన్నాహాలు ప్రారంభించింది. భారత జట్టు ప్రాక్టీస్‌కు సంబంధించిన పలు వీడియోలు సోషల్ మీడియాలో ప్రత్యక్షమయ్యాయి. లంకను తగలబెట్టేందుకు భారత ఆటగాళ్లు సిద్ధంగా ఉన్నారని ఈ వీడియోల్లో చూడవచ్చు. తమ ప్రిపరేషన్‌లో ఎలాంటి అవకాశాన్ని వదిలిపెట్టకూడదనే లక్ష్యంగా పెట్టుకున్నారు. అందుకే భారత ఆటగాళ్లు మైదానంలో విపరీతంగా చెమటోడ్చారు. భారత జట్టు ప్రాక్టీస్‌కు సంబంధించిన కొన్ని వీడియోలను షేర్ చేసింది. ఈ వీడియోల్లో కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్, మహ్మద్ సిరాజ్, ర్యాన్ పరాగ్, హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్, రింకూ సింగ్ ఉన్నారు.బౌలింగ్ మరియు బ్యాటింగ్, ఫీల్డింగ్ విషయంలో గంభీర్ తనదైన రీతిలో ఆటగాళ్లను ట్రైన్ చేస్తున్నాడు. జూలై 27 నుంచి భారత్-శ్రీలంక మధ్య టీ20 సిరీస్ ప్రారంభం కానుంది.టీ20 సిరీస్ షెడ్యూల్:మొదటి టీ20:జూలై 27న పల్లెకెలె అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం2వ టీ20:జూలై 28న పల్లెకెలె అంతర్జాతీయ క్రికెట్ స్టేడియం3వ టీ20: జూలై 30న పల్లెకెలె అంతర్జాతీయ క్రికెట్ స్టేడియంటీ20 సిరీస్ భారత జట్టుసూర్యకుమార్ యాదవ్ (కెప్టెన్), శుభమన్ గిల్ (వైస్ కెప్టెన్), యశస్వి జైస్వాల్, రింకూ సింగ్, రియాన్ పరాగ్, రిషబ్ పంత్ (వికెట్ కీపర్), సంజు శాంసన్ (వికెట్ కీపర్), హార్దిక్ పాండ్యా, శివమ్ దూబే, అక్షర్ పటేల్, వాషింగ్టన్ సుందర్, రవి బిష్ణో అర్ష్‌దీప్ సింగ్, ఖలీల్ అహ్మద్, మహ్మద్ సిరాజ్.

## గుజరాత్ టైటాన్స్ కు నెహ్రా బై..బై.. కొత్త కోచ్ గా సిక్సర్ల కింగ్



ఐపీఎల్ వేలానికి ఇంకా కొన్ని నెలల సమయం ఉన్నప్పటకీ ఫ్రాంచైజీలు తమ తమ వ్యూహాల్లో అప్పుడే బిజీగా ఉన్నట్టు తెలుస్తోంది. అదే సమయంలో కొందరు కీలక ప్లేయర్లు కూడా వేలంలోకి వెళ్లేందుకు రెడీ అవుతున్నారు.ఈ సారి చాలా జట్లలో మార్పులు ఖాయమని చెప్పొచ్చు. కేవలం ఆటగాళ్ళలోనే కాదు సపోర్టింగ్ స్టాఫ్ లోనూ మార్పులు జరగనున్నాయి. తాజాగా గుజరాత్ టైటాన్స్ కు కోచ్ ఆశిష్ నెహ్రా ఆ ఫ్రాంచైజీకి గుడ్ బై చెప్పనున్నట్టు సమాచారం. తానే వీడాలనుకుంటున్నాడా లేక ఫ్రాంచైజీనే తప్పిస్తోందా అన్న దానిపై క్లారిటీ లేదు. గుజరాత్ టైటాన్స్ మొదటి సీజన్ నుంచి నెహ్రా ఆ జట్టుతోనే ఉన్నాడు. మూడు సీజన్లలో రెండుసార్లు గుజరాత్ ను ఫైనల్ చేర్చడంలో నెహ్రా పాత్ర చాలానే ఉంది. ముఖ్యంగా ఫుట్ బాల్ కోచ్ తరహాలో బౌండరీ దగ్గర తిరుగుతూ ఆటగాళ్ళను మోటివేట్ చేస్తూ సక్సెస్ అయ్యాడు.యువ ఆటగాళ్ళను ప్రోత్సహించడంలో ముందుండే నెహ్రాకు 17వ సీజన్ మాత్రం కలిసిరాలేదు. గుజరాత్ టైటాన్స్ కనీసం ప్లే ఆఫ్స్ కూడా చేరలేదు. ఇలాంటి పరిస్థితుల్లో వచ్చే సీజన్ కు ముందు అతను జట్టును వీడనున్నట్టు వార్తలు వస్తున్నాయి. ఆశిష్ నెహ్రా స్థానంలో సిక్సర్ల వీరుడు యువరాజ్ సింగ్ ను గుజరాత్ టైటాన్స్ తమ కోచ్ గా నియమించకునే అవకాశమున్నట్టు తెలుస్తోంది. దీనిపై యువీతో చర్చలు కూడా జరిపినట్టు, అతను కూడా సానుకూలంగా స్పందించినట్టు సమాచారం. అటు డైరెక్టర్ ఆఫ్ క్రికెట్ విక్రమ్ సోలంకి కూడా గుజరాత్ కు గుడ్ బై చెప్పనున్నాడు. ప్రస్తుతానికి అధికారిక ప్రకటన ఏదీ లేకున్నా మార్పులు మాత్రం ఖాయమని గుజరాత్ ఫ్రాంచైజీ వర్గాలు తెలిపాయి.కాగా ఇప్పటికే పలు ఫ్రాంచైజీల తమ తమ కోచింగ్ స్టాఫ్ పైనా కీలక నిర్ణయాలు తీసుకుంటున్నాయి. ఇటీవలే ఢిల్లీ క్యాపిటల్స్ రికీ పాంటింగ్ కు ఉద్వాసన పలికింది. అలాగే రాజస్థాన్ రాయల్స్ తో పాటు కోల్ కతా నైట్ రైడర్స్ టీమిండియా మాజీ కోచ్ ద్రావిడ్ కోసం ప్రయత్నిస్తున్నాయి. అటులక్నోసూపర్‌జెయింట్స్‌వీవీఎస్ లక్ష్మణ్‌ను మెంటార్ గా నియమించుకునే అవకాశం కనిపిస్తోంది.

## హిట్ మ్యాన్ పై కన్నేసిన ఫ్రాంచైజీలు, రోహిత్ కోసం పోటీపడే జట్లు ఇవే



ఐపీఎల్ ముంబై ఇండియన్స్ మాజీ కెప్టెన్ రోహిత్ శర్మ ఆ ఫ్రాంచైజీని వీడనున్నాడన్న వార్తల నేపథ్యంలో పలు టీమ్స్ అతనిపై కన్నేశాయి. సారథిగా ముంబైకి ఐదు టైటిల్స్ అందించిన హిట్ మ్యాన్ కోసం మెగావేలంలో గట్టిపోటీ ఖాయంగా కనిపిస్తోంది. ముఖ్యంగా మూడు ఫ్రాంచైజీలు రోహిత్ ను దక్కించుకునేందుకు ప్రయత్నిస్తాయని అంచనా వేస్తున్నారు. రోహిత్ కోసం బాగా ఆసక్తిగా ఉన్న టీమ్స్ జాబితాలో లక్నో సూపర్ జెయింట్స్ ముందుందని చెప్పొచ్చు. 2022లో ఐపీఎల్ లోకి ఎంట్రీ ఇచ్చిన లక్నో ఈ ఏడాది ఏడో స్థానంలో నిలిచింది. కేఎల్ రాహుల్ కెప్టెన్సీలో ఆ జట్టు పేలవ ప్రదర్శన కనబరిచింది. ఈ కారణంగానే రాహుల్ తో ఆ ఫ్రాంచైజీ ఓనర్ గోయెంకాకు విభేదాలు వచ్చినట్టు వార్తలు వినిపించాయి. దీంతో కొత్త కెప్టెన్ వేటలో పడిన లక్నో రోహిత్ కోసం ప్రయత్నిస్తోంది. రాహుల్ జట్టును వీడితే అతని స్థానంలో కెప్టెన్ గానూ, ఓపెనర్ గానూ రోహిత్ లక్నోకు మేజర్ అడ్వాంటేజ్ గా చెప్పొచ్చు.రోహిత్ శర్మ కోసం ప్రయత్నిస్తున్న మరో టీమ్ ఢిల్లీ క్యాపిటల్స్ ప్రస్తుత సారథి రిషబ్ పంత్ ఆ జట్టును వీడే అవకాశముందన్న వార్తల నేపథ్యంలో రోహిత్ ను తీసుకోవడం కోసం వేలంలో గట్టిగానే ట్రై చేస్తుంది. ఓపెనర్ గానూ, సారథిగా హిట్ మ్యాన్ కు తిరుగులేని రికార్డుండడంతో ఢిల్లీ టైటిల్ కల నెరవేరుస్తాడని ఆ ఫ్రాంచైజీ భావిస్తోంది.ఇక పంజాబ్ కింగ్స్ కూడా రోహిత్ శర్మపై కన్నేసినట్టు సమాచారం. ఇప్పటి వరకూ టైటిల్ గెలవని పంజాబ్ కు ప్రతీ సీజన్ లో సరైన సారథ్య లోపమే ఇబ్బందిగా మారింది. ప్రస్తుత కెప్టెన్ శిఖర్ ధావన్ గాయంతో తప్పుకోవడం 17వ సీజన్ లో శామ్ కరన్ జట్టును లీడ్ చేశాడు. వీరిద్దరూ కూడా ఫ్రాంచైజీ ఓనర్ల అంచనాలను అందుకోలేకపోయారు. ఈ సీజన్ లో పంజాబ్ ఏడు విజయాలతో ఆరోస్థానానికే పరిమితమైంది. వేలానికి ముందే ధావన్ ను రిలీజ్ చేయనున్న పంజాబ్ రోహిత్ శర్మను సారథిగా ప్రయత్నించే అవకాశముంది.కాగా కెరీర్ ఆరంభంలో డెక్కన్ ఛార్జర్స్ కు ప్రాతినిథ్యం వహించిన రోహిత్ శర్మ 2011లో ముంబైకి మారాడు. ఆ తర్వాత 2013లో ముంబై జట్టు పగ్గాలు అందుకున్న హిట్ మ్యాన్ ఐదుసార్లు ఛాంపియన్ గా నిలిపాడు. ఆటగాడిగానూ ఐపీఎల్ లో రోహిత్ కు తిరుగులేని రికార్డుంది. రోహిత్ 17 ఏళ్ల ఐపీఎల్ కెరీర్ ను చూస్తే 257 మ్యాచ్ లలో 6628 పరుగులు చేసాడు. దీనిలో 2 సెంచరీలు, 43 హాఫ్ సెంచరీలు ఉన్నాయి. మొత్తం మీద ఈ సారి మెగా వేలంలో రోహిత్ శర్మ కోసం ఫ్రాంచైజీలు కోట్లు కుమ్మరించే అవకాశముంది.

## క్రీడారంగానికి రూ.3,442 కోట్లు



కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఇవాళ 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన కేంద్ర బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు.క్రీడా రంగానికి రూ.3,442.32 కోట్లు కేటాయించారు.దీనిలో అత్యధికంగా ప్రాజెక్ట్ ఖేలో ఇండియాకు రూ. 900 కోట్లు కేటాయించారు. మొత్తంగా గత ఆర్థిక సంవత్సరంతో పోలిస్తే ఈ సారి క్రీడలకు బడ్జెట్‌లో స్వల్ప పెరుగుదల కనిపించింది.వచ్చే నెలలో పారిస్ ఒలింపిక్స్ ముగియనుండటం, కామన్వెల్త్ క్రీడలు, ఆసియా క్రీడలకు మరో రెండేళ్ల పాటు సమయం ఉండటంతో రూ.45.36 కోట్లు మాత్రమే అదనంగా కేటాయించారు. గ్రామీణస్థాయిలో క్రీడలను ప్రోత్సహించేందుకు కేంద్ర ప్రభుత్వం చేపట్టిన 'ఖేలో ఇండియా'కు గతంలో కంటే రూ.20 కోట్లు పెంచారు. 2023-23కు ఖేలో ఇండియాకు రూ.596.39 కోట్లు కేటాయించారు. ఆ తర్వాత 2023-24కు గానూ రూ.1000 కోట్లుగా పెంచారు.2018లో ఖేలో ఇండియా యూత్ గేమ్స్‌ను ప్రారంభించిన విషయం తెలిసిందే. దేశవ్యాప్తంగా ఎక్సలెన్స్ సెంటర్లను ఏర్పాటు చేసి క్రీడలను ప్రోత్సహిస్తున్నారు. 2020లో ఖేలో ఇండియా యూనివర్సిటీ గేమ్స్, ఖేలో ఇండియా వింటర్ గేమ్స్ కూడా ప్రారంభించారు. 2023లో ఖేలో ఇండియా పారా గేమ్స్ కూడా మొదలయ్యాయి.కాగా, ఈ బడ్జెట్‌లో జాతీయ క్రీడా సమాఖ్యకు రూ. 15 కోట్లు పెంచి రూ.340 కోట్లు కేటాయించారు. దేశవ్యాప్తంగా స్టేడియాలను నిర్వహిస్తూ, అంతర్జాతీయ పోటీలకు క్రీడాకారులను సిద్ధం చేస్తున్న స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ ఇండియాకు రూ.822.60 కోట్లు కేటాయించారు. నేషనల్ యాంటీ డోపింగ్ ఏజెన్సీ (నాడా), నేషనల్ డోప్ టెస్టింగ్ లాబొరేటరీ (ఎన్‌డీటీఎల్) బడ్జెట్‌లలో స్వల్ప పెరుగుదల కనిపించింది. నాడాకు రూ.22.30 కోట్లు, ఎన్డీటీఎల్‌కు రూ.22 కోట్లు కేటాయించారు.



## శృంగార సన్నివేశాలపై ప్రశ్న: అంజలి రియాక్షన్ ఇదీ

**హైదరాబాద్:** తాను నటించిన వెబ్‌సిరీస్‌లోని శృంగార సన్నివేశాలపై ఎదురైన ప్రశ్నకు అంజలి తనదైన శైలిలో సమాధానమిచ్చారు. వృత్తిపరంగా ఇబ్బంది లేకపోయినా వ్యక్తిగతంగా ఉంటుందన్నారు.అంజలి, శ్రీతేజ, రవీంద్ర విజయ్, అనన్య నాగళ్ల ప్రధాన పాత్రల్లో ముకేశ్ ప్రజాపతి రూపొందించిన సిరీస్ 'బహిష్కరణ' . ఇటీవల ఓటీటీ 'జీ 5'లో విడుదలైన ఈ సిరీస్‌కు ప్రేక్షకాదరణ దక్కింది. ఈ సందర్భంగా మంగళవారం నిర్వహించిన ప్రెస్‌మీట్‌లో టీమ్ పాల్గొంది.'ఇంటిమేట్ సీన్స్‌లో నటించేటప్పుడు శ్రీతేజ్‌తో ఇబ్బంది పడ్డారా? రవీంద్ర విజయ్‌తోనా?' అని ఓ విలేకరి ప్రశ్నించగా అంజలి స్పందించారు. 'ఇబ్బంది పుష్ప (సిరీస్‌లో పోషించిన పాత్ర)కు ఉండదు. కానీ, అంజలికి ఉంటుంది. శ్రీతేజతో కలిసి నటించినా.. రవీంద్ర విజయ్‌తో నటించినా ఇబ్బందే. ఎందుకంటే ఏ సీన్ చిత్రీకరణ అయినా కనీసం 20 మంది సెట్‌లో ఉంటారు. మేల్ యాక్టర్ అయినా అలాంటి సన్నివేశాల్లో నటించడం తేలిక కాదు" అని అన్నారు. ఇదే టాపిక్‌పై రవీంద్ర విజయ్ మాట్లాడుతూ.. "అలాంటి సీన్స్‌లో నటించడం ఎవరికైనా ఇబ్బందే. ఎంజాయ్ చేస్తూ నటించేదైతే కాదు. ఎప్పుడు ఎలా రియాక్ట్ అవ్వాలో ముందుగానే మాట్లాడుకుని, తర్వాత నటిస్తాం" అని తెలిపారు. రివెంజ్ డ్రామాగా రూపొందిన ఈ సిరీస్‌లో అంజలి వేశ్యగా నటించారు.

## ఇకపై ఒకేసారి 3 సినిమాలు




కల్కి సూపర్ సక్సెస్, ప్రభాస్‌లో కొత్త ఉత్సాహాన్ని నింపింది. తెలుగు రాష్ట్రాల్లోనూ, హిందీ మార్కెట్‌లోనూ, ఓవర్సీస్‌లోనూ భారీ ఓపెనింగ్స్ రాబట్టగల ఏకైక తెలుగు స్టార్ తానేనని, కల్కి సినిమాతో మరోసారి నిరూపించుకున్నాడు రెబల్ స్టార్.ఇదిలా ఉంటే, ఈ ఏడాది చివర్లో 2 కొత్త ప్రాజెక్టుల నిర్మాణాన్ని ప్రారంభించేందుకు సన్నాహాలు చేస్తున్నాడు, అలాగే కొన్నేళ్లుగా ప్రీ-ప్రొడక్షన్ లో ఉన్న మరో చిత్రానికి సంబంధించిన పనిని కొనసాగించబోతున్నాడు ప్రభాస్.దర్శకుడు ప్రశాంత్ నీల్ "సాలార్ 2" చిత్రాన్ని ఆగస్టులో ప్రారంభించాలని భావిస్తున్నాడు. ప్రభాస్ షూటింగ్‌లో జాయిన్ అవ్వాల్సి ఉంటుంది. "కల్కి" విడుదలైన తర్వాత ప్రభాస్ స్టార్ట్ చేయబోయే సినిమా ఇదే. దీంతో పాటు కల్కి-2 కూడా చేయాలి.ఇక ఈ సంవత్సరం ముగిసేలోపు హను రాఘవపూడి పీరియాడికల్ డ్రామా కూడా స్టార్ట్ చేస్తాడు ప్రభాస్. ప్రస్తుతం రాజాసాబ్ సినిమా చేస్తున్నాడు ప్రభాస్. చాన్నాళ్లుగా సెట్స్ పై ఉన్న ఆ సినిమా షూటింగ్ ను ప్రభాస్ ముందుగా పూర్తిచేయాల్సి ఉంది.ఇలా ఒకేసారి 3 సినిమాల్ని కొనసాగించాలనుకుంటున్నాడు యంగ్ రెబల్ స్టార్. వీటిలో ఒకటి పూర్తయిన తర్వాత.. సందీప్ వంగ దర్శకత్వంలో స్పిరిట్ సినిమా మొదలవుతుంది.

## అదే నాకు బాగా ఉపయోగపడింది.. అల్లు శిరీష్ హీరోయిన్ కామెంట్స్




అల్లు శిరీష్ కథానాయకుడిగా శామ్ ఆంటోన్ దర్శకత్వంలో రూపొందుతోన్న 'బడ్డీ' సినిమాతో ప్రిషా సింగ్ హీరోయిన్‌గా టాలీవుడ్ ఎంట్రీ ఇస్తోంది.ఈ సందర్భంగా ప్రిషా సింగ్ మాట్లాడుతూ నా ఫొటోలను చూసి ఆడిషన్‌కు పిలిచారు, సెలక్ట్ అయ్యా అని చెప్పుకొచ్చింది. అయితే సెలెక్ట్ అయ్యాక పాత్రలోని వేరియేషన్స్ చూసి నేను చేయగలనా! అని కూడా ఆలోచించా,కానీ హ్యాపీగా చేసేశానని అన్నారు. బడ్డీ చిత్రంలో నేను ఎయిర్ హోస్టెస్ పాత్రలో కనిపిస్తా, అందుకోసం నేను చాలా మంది ఎయిర్ హోస్టెస్‌ను గమనించానని అన్నారు. వారెలా నడుస్తారు.. ఎలా మాట్లాడుతారు, ఇతరులతో ఎలా ప్రవర్తిస్తారు వంటి విషయాలను గమనించాను. ఈ క్రమంలో డైరెక్టర్ ఎయిర్ హోస్టస్ పాత్ర చేయటానికి నాకు కొన్ని రెఫరెన్స్‌లనిచ్చారు అవి కూడా బాగా ఉపయోగపడ్డాయి. టాలీవుడ్లో నటించటం నటిగా నాకొక మంచి ఎక్స్‌పీరియెన్స్. ఇంకా వైవిధ్యమైన పాత్రలు చేయటానికి ఆసక్తిగా ఎదురుచూస్తున్నానన్నారు. అంతేకాదు వైల్డ్ లైఫ్ ఫొటోగ్రఫీ అంటే ప్రిషకు అభిరుచి ఎక్కువట. తన ఇన్‌స్టాగ్రామ్‌లో రీసెంట్‌గా దీనికి సంబంధించిన ఫొటోలను షేర్ చేసిందామె. అడవుల్లో వైల్డ్ లైఫ్‌కు సంబంధించిన యాత్రికులతో కలిసి సఫారీల్లో వెళ్లి అక్కడి జంతువులను తన కెమెరాల్లో బంధిస్తుంటుందట. 'వైల్డ్ లైఫ్ అంటే కేవలం జంతువులను, చెట్లకు సంబంధించిన ఫొటోలను కెమెరాల్లో బంధించటం మాత్రమే కాదు, వాటికి సంబంధించి సహజమైన భావోద్వేగాలను బంధించటమే అంటోంది ఆమె. అలాంటి విషయాలను నా కెమెరాలో బంధించినప్పుడు సంతృప్తిని, మంచి అనుభవాన్ని ఇస్తుంది. మనం కెమెరాలో బంధించే ప్రతి విషయానికి బలమైన కథ ఉంటుంది. నటన పరంగానూ ఇది నన్ను మెరుగుపరుచుకునేలా చేసింది. కెమెరా ముందు ధైర్యంగా నటించగలుగుతున్నానన్నారు.

## పవన్ కల్యాణ్‌తో డ్యాన్స్ చేశా: పాట మోత మోగిపోద్ది: అనసూయ



**ఇంటర్నెట్ డెస్క్:** పవన్ కల్యాణ్‌తో కలిసి తాను ఓ పాటకు డ్యాన్స్ చేశానని, అందుకు గర్వంగా ఉందని యాంకర్, నటి అనసూయ తెలిపారు.టీవీల్లో ఆ పాట మోత మోగిపోద్దంటూ ఆసక్తి రేకెత్తించారు. తాను టీమ్ లీడర్‌గా వ్యవహరిస్తున్న ఓ షోలో ఈ విషయాన్ని వెల్లడించారు. ఏ సినిమాలో పవన్‌తో కలిసి డ్యాన్స్ చేశారో మాత్రం చెప్పలేదు. ఆమె కామెంట్స్‌కు సంబంధించిన విజువల్స్ నెట్టింట చక్కర్లు కొడుతున్నాయి. 'ఇదేం ట్విస్ట్' అంటూ ఫ్యాన్స్ కామెంట్లు పెడుతున్నారు. పవన్ హీరోగా రూపొందుతోన్న.. 'హరిహర వీరమల్లు'లో ఆమె డ్యాన్స్ చేసిందా? 'ఉస్తాద్ భగత్‌సింగ్'లోనా? 'ఓజీనా?' అంటూ చర్చ సాగిస్తున్నారు.పవన్ కల్యాణ్- త్రివిక్రమ్ కాంబినేషన్‌లో గతంలో తెరకెక్కిన 'అత్తారింటికి దారేది'లోనే అనసూయకు అవకాశం రాగా అప్పుడు ఆమె తిరస్కరించారు. అప్పుడూ ఓ పాటలో నటించే ఛాన్స్ వచ్చింది. అందులో ఇంకొందరితో కలిసి యాక్ట్ చేయడం ఇష్టంలేక రిజెక్ట్ చేసినట్టు అనసూయ గతంలో ఓ ఇంటర్వ్యూలో తెలిపారు.



## మరో భారీ బడ్జెట్ సినిమాతో రానున్న బెల్లంకొండ

నిర్మాత బెల్లంకొండ సురేష్ తనయుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ టాలీవుడ్‌లో తనకంటూ ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాడు. గత కొన్నేళ్లుగా అతనికి సరైన హిట్ లేదు.ఛత్రపతి హిందీ రీమేక్‌తో తన అదృష్టాన్ని పరీక్షించుకోవడానికి ప్రయత్నించాడు, కానీ అక్కడ సినిమా ఘోరంగా ఫెయిల్ అయింది. ఇప్పుడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్ తదుపరి చిత్రాన్ని మెగా బడ్జెట్ థ్రిల్లర్ గా ప్లాన్ చేస్తున్నారు. ఈ చిత్రానికి తాత్కాలికంగా BSS12 అనే టైటిల్ పెట్టారు.ఈ చిత్రానికి సంబంధించిన పోస్టర్‌ను విడుదల చేశారు. ఇందులో సాయి శ్రీనివాస్ అడవిలోని గుడి వైపు చూస్తున్నట్లు తెలుస్తోంది. సోషల్ ఫాంటసీ థ్రిల్లర్ తరహాలో ఈ సినిమా ఉండబోతుంది. 400 ఏళ్ల నాటి దేవాలయం నేపథ్యంలో ఈ సినిమా ఉంటుందని టాక్ వినిపిస్తోంది. సుధీర్ బైరెడ్డి రచన మరియు దర్శకత్వం వహించనున్నారు. మూన్‌షైన్ పిక్చర్స్ బ్యానర్‌పై మహేష్ చందు ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. ఈ చిత్రానికి సంబంధించిన నటీనటుల వివరాలు ఇంకా బయటకు రాలేదు. ఈ చిత్రాన్ని వచ్చే ఏడాది.. 2025 సమ్మర్‌లో విడుదల చేసేందుకు ప్లాన్ చేస్తున్నట్లు సమాచారం. ఈ సినిమా ప్రముఖ భాషల్లో విడుదల కానుంది.

## చిరంజీవిని చిరంజీవి అనే పిలుస్తా.. గారు అని పిలవను!

బి ఎస్ కె మెయిన్ స్ట్రీమ్ పతాకంపై బండి సరోజ్ కుమార్ హీరోగా నటిస్తూ దర్శకత్వం వహిస్తున్న చిత్రం "పరాక్రమం".శృతి సమన్వి, నాగ లక్ష్మి, మోహన్ సేనాపతి, నిఖిల్ గోపు, అనిల్ కుమార్ ప్రధాన పాత్రల్లో నటిస్తున్నారు. ఈ సినిమా ఆగస్టు 22న గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కానుంది. ఈ క్రమంలో తాజాగా హైదరాబాద్ లో ప్రెస్ మీట్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మూవీ రిలీజ్ అనౌన్స్ మెంట్ టీజర్ విడుదల చేశారు. ఈ సందర్భంగా బండి సరోజ్ కుమార్ మాట్లాడుతూ - మా పరాక్రమం సినిమాను చిరంజీవి బర్త్ డే సందర్భంగా ఆగస్టు 22న విడుదల చేస్తున్నా, చిరంజీవిని గారు అని పిలవమని కొంద రు కామెంట్స్ పెడుతున్నారు. మన ఇంట్లో అమ్మను అమ్మ అనే పిలుస్తాం అమ్మ గారు అని పిలవం. అలాగే నన్ను ఎంతోఇన్స్‌పైర్ చేసిన చిరంజీవిని చిరంజీవి అనే పిలుస్తాను.



## ఒకేరోజు రెండు సినిమాలు.. తనతో పోటీ పడుతున్న రష్మిక..!

కన్నడ భామ రష్మిక మందన్న సౌత్ లో స్టార్ క్రేజ్ తెచ్చుకోగా ఇప్పుడు అదే ఫాం బాలీవుడ్ లో కూడా కొనసాగిస్తుంది. అమ్మడు చేస్తున్న సినిమాలు వరుస హిట్లుగా అవుతున్న కారణంగా రష్మికకు సూపర్ పాపులారిటీ ఏర్పడుతుంది. రెండేళ్ల క్రితం వచ్చిన పుష్ప 1 తో పాన్ ఇండియా హిట్ అందుకున్న రష్మిక లాస్ట్ ఇయర్ యానిమల్ తో అదిరిపోయే సక్సెస్ అందుకుంది. యానిమల్ హిట్ తో అమ్మడు టాప్ రేంజ్ కి వెళ్లింది.ప్రస్తుతం పుష్ప 2లో నటిస్తున్న రష్మిక మరో పక్క బాలీవుడ్ లో ఛావా సినిమాలో కూడా భాగం అవుతుంది. ఈ సినిమాను లక్ష్మణ్ ఉటేకర్ డైరెక్ట్ చేస్తుడగా సినిమాలో విక్కీ కౌశల్ హీరోగా నటిస్తున్నాడు. హిస్టారికల్ బ్యాక్ డ్రాప్ తో వస్తున్న ఈ ఛావా సినిమా మొదట ఆగష్టు 15న రిలీజ్ చేయాలని అనుకోగా ఆ డేట్ మిస్ అయ్యింది.ఇక ఇప్పుడు ఛావా సినిమాను డిసెంబర్ 6న రిలీజ్ చేయాలని చూస్తున్నారు. ఐతే అదే డేట్ న అల్లు అర్జున్ పుష్ప 2 సినిమా వస్తుంది. పుష్ప 2 వర్సెస్ ఛావా రెండు సినిమాలు అది కూడా రష్మిక నటిస్తున్న ఈ సినిమాలు ఒకే రోజు రిలీజ్ అవుతున్నాయి. ఐతే ఏ సినిమా ప్రేక్షకులను అలరిస్తుందో చూడాలి.తను చేసే సినిమాలతో ప్రేక్షకులను అలరిస్తూ వస్తున్న రష్మిక ప్రతి పాత్రతో ప్రేక్షకులను సర్ ప్రైజ్ చేస్తుంది. పుష్ప 2 లో శ్రీవల్లి పాత్రని కొనసాగిస్తున్న అమ్మడు ఛావా సినిమాలో మాత్రం మహారాణిగా నటిస్తుందని తెలుస్తుంది. రష్మిక మందన్న తన సినిమాతో తానే పోటీ పడుతూ సర్ ప్రైజ్ చేయబోతుంది. ఇలా ఒకేరోజు తను నటించిన రెండు సినిమాలు రిలీజ్ అవ్వడం చాలా తక్కువ మంది హీరోయిన్స్ ఎక్స్ పీరియన్స్ చేస్తారు.




## కోట్ల విలువ చేసే బహుమతులు కురిపించిన సెలబ్రిటీస్..



అనంత్ అంబానీ - రాధిక మర్చంట్ ల వివాహం జరిగి 10 రోజులకు పైగానే అవుతున్నా.. ఇంకా ఈ వివాహానికి సంబంధించిన ఏదో ఒక విషయం సోషల్ మీడియాలో వైరల్ గా మారుతూనే ఉంది.ఈ క్రమంలోనే అనంత్ అంబానీ - రాధికా మర్చంట్ ఏకంగా రూ .5వేల కోట్ల ఖర్చుతో తమ వివాహాన్ని అంగరంగ వైభవంగా జరుపుకున్నారు అంతేకాదు ప్రపంచం నలుమూలలో ఉండే సెలెబ్రిటీలు ఈ వివాహానికి హాజరయ్యారు. ఈ వివాహానికి హాజరైన సెలబ్రిటీలకు అంబానీ ఫ్యామిలీ ఒక్కొక్కరికి రూ .2కోట్ల రూపాయల విలువైన వాచ్లను బహుమతిగా అందించింది. మరి అంత ఖరీదైన బహుమతులను అందుకున్నారు కదా.. ఈ వివాహానికి హాజరైన సెలబ్రిటీలు ఈ కొత్త జంటకు ఎటువంటి బహుమతులు ఇచ్చారు..?వాటి ఎంత ఖరీదు ?అనే విషయాలు వైరల్ గా మారుతున్నాయి. మరి అవేంటో ఒకసారి చూద్దాం.మార్క్ జుకర్ బర్గ్: ఫేస్బుక్ వ్యవస్థాపకుడు మార్క్ జుకర్ బర్గ్ రూ.300 కోట్ల విలువైన ప్రైవేట్ జెట్ ను బహుమతిగా అందించారు.జెఫ్ బెజోస్: అమెజాన్ సీఈఓ జెఫ్ బెజోస్ రూ.11.5 కోట్ల విలువైన లగ్జరీ కారును బహుమతిగా అందించారు.షారుక్ ఖాన్: 40 కోట్ల రూపాయల విలువైన అపార్ట్మెంట్ ను రాధిక - అనంత్ జంటకు బహుమతిగా అందించారు. ప్రస్తుతం ఈ లగ్జరీ అపార్ట్మెంట్ ఫ్రాన్స్ లో ఉంది.అమితాబ్ బచ్చన్ : అమితాబ్ బచ్చన్ కుటుంబం కూడా బహుమతిలో వెనుకబడలేదు. రాధికకు రూ.30 కోట్ల విలువైన పచ్చహారాన్ని బహుమతిగా అందించింది.దీపికా పదుకొనే - రణవీర్ సింగ్: ప్రముఖ బాలీవుడ్ బ్యూటీ దీపికా పదుకొనే ఆమె భర్త ప్రముఖ హీరో రణవీర్ సింగ్ ఏకంగా రూ.20 కోట్ల విలువైన కస్టమైజ్డ్ రోల్స్ రాయిస్ కార్ ను బహుమతిగా అందించారు.అలియా భట్ - రణబీర్ కపూర్: బాలీవుడ్ క్యూట్ జోడి అలియా భట్ - రణబీర్ కపూర్ కూడా రాధిక - అనంత్ జంటకు రూ .9 కోట్ల విలువైన మెర్సిడెస్ కారును బహుమతిగా అందించారు.కత్రినా కైఫ్ విక్కీ కౌశల్: ఈ జంట రూ.19 లక్షల విలువైన బంగారు హారం అందించారు.కియారా అద్వానీ - సిద్ధార్థ మల్హోత్రా: కియారా- సిద్ధార్థ మల్హోత్రా రూ.25 లక్షల విలువైన చేతితో నేసిన శాలువా బహుకరించారు.ప్రస్తుతం ఈ సెలబ్రిటీలు ఇచ్చిన బహుమతులు చూసి అందరూ ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు.